## గట్టు వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం



రామసముద్రం, మార్చి 5 ప్రభాత వార్త

రామసముద్రం మండలం చంబకూరు గ్రామపంచాయతీలో జరుగుతున్నటువంటి శ్రీ గట్టు వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం స్వామివారి కల్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ అర్చకులు, కార్యనిర్వాహకులు స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి, శాస్త్రోక్తంగా చెంపకూరు కేంద్రంలో ఎదురుగోలు మెరివిని జరిపారు. అనంతరం శ్రీ గట్టు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు రామచంద్ర బట్టర్, శంకర స్వామి బృందంచే వేద మంత్రాలతో, అశేష జనసమూహం మధ్య కార్య నిర్వాహకుల ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణంను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అలాగే గరుడ వాహనం పై స్వామి వారు పురవీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శన మిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని తిలకించి పునీతులయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా దిగువపల్లి గ్రామస్తులు పెద్ద ఎత్తున గట్టు ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.


ప్రైసలరీ
# కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
శుక్రవారం 06 మార్చి 2026


## మహిళలకు ఆటల పోటీలు..

కడప కార్పొరేషన్ మార్చి 5 ప్రభాతవార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా యన్‌జివో మహిళా విభాగం ఆధ్వర్యంలో గురువారం కడప కోటిరెడ్డి మహిళల డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో మహిళా ఉద్యోగుల ఆటల పోటీలను జిల్లా యన్‌జివో అధ్యక్షులు బి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి పి. నిత్య పూజయ్య, పిఇటీ మాస్టర్ కే. మదన్మోహన్‌లు ప్రారంభించారు. జిల్లా మహిళా చైర్మన్ బి. క్రిష్ణకుమారి కన్వీనర్ ఎన్ఎం సునీత పర్యవేక్షణలో లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్, షార్టపుట్ టగ్గాఫోర్ వంటి ఆటలు ఆడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి టీ. శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి డి. పద్మనాభరావు ఎన్. రాజశేఖర్ కే. సుహాసిని కుమారి సిటీ సంయుక్త కార్యదర్శి సంగీత, నర్సింగ్ సూపరింటెండెంట్ గంగులమ్మ, సిటీ కార్యదర్శి లు సాంబశివరావు, సైలేశ్వర్ రెడ్డి, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



### శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు

# అత్యంత వైభవంగా నిర్వహించాలి

**భక్తులకు అన్ని మౌలిక సౌకర్యాలు సంకల్పించాలి**

**ఆలయం, కళ్యాణ వేదిక వద్ద నిర్వహిస్తున్న పనులను సకాలంలో పూర్తి చేయాలి**

**కడప కలెక్టర్, ఎస్పీ, టీటీడీ జేఈవో అధికారుల సమీక్ష**



ఒంటిమిట్ట మార్చి. 05 ప్రభాతవార్త

టీటీడీ పర్యవేక్షణలో ఈనెల 27వ తేదీ, నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీ కోదండ రామ స్వామి బ్రహ్మోత్సవాలను అత్యంత కట్టుదిట్టంగా ఎటువంటి రాజీ లేకుండా గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అత్యంత ఆడంబరంగా నిర్వహించాలని గురువారం నిర్వహించిన టీటీడీ ,జిల్లా క్షేత్రస్థాయి ఉన్నతాధికార సమావేశంలో కడప కలెక్టర్ చెరుకూరి. శ్రీధర్, కడప సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ సచ్చేత్ విశ్వనాథ్, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం అధికారులకు పిలుపునిచ్చారు. బ్రహ్మోత్సవాలు దగ్గర పడుతున్న తరుణంలో ఏర్పాట్ల నిమిత్తం వారు ఒంటిమిట్టకు రావడం జరిగింది. ముందుగా వారు శ్రీ కోదండ రామస్వామి దర్శనార్థం ఆలయంలోకి వెళ్లడం జరిగింది. ఆలయ అర్చకులు టీటీడీ పర్యవేక్షణలో వారికి వేదమంత్రాలతో ఆలయంలోకి ఆహ్వానం పలకడం జరిగింది. మంగళ వాయిద్యాల మధ్య ఆలయ ప్రదక్షిణ గావిస్తూ రామయ్య సన్నిధికి తీసుకెళ్లారు. వారి వారి గోత్రనామాలతో శ్రీ కోదండరామ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసి మధ్యరంగంలో అర్చకులు వేద ఆశీర్వచనం గావించారు. ముందుగా వారు శ్రీ కోదండరామస్వామి ఆలయ పరిసరాల్లో, కళ్యాణ వేదిక వద్ద భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న మౌలిక సదుపాయాల పనులను ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం వారు పరిపాలనా కార్యాలయంలో అధికార సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కడప కలెక్టర్ చెరుకూరి .శ్రీధర్ మాట్లాడుతూ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు సమీపిస్తున్నాయని సమయం తక్కువగా ఉన్నదని భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న పనులన్నీ సకాలంలో పూర్తి చేయాల్సిందిగా అధికారులను ఆజ్ఞాపించడం జరిగింది. బ్రహ్మోత్సవాలు పగడ్బందీగా కట్టుదిట్టంగా నిర్వహించాలన్నాడు. బ్రహ్మోత్సవాలలో పాలు పంచుకుంటున్న భక్తుల మౌలిక సౌకర్యాల విషయంలో ఎటువంటి రాజీ ఉండకూడదని అత్యంత జాగ్రత్తగా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నాడు. శ్రీరామనవమి, ఏప్రిల్ ఒకటో తేదీన నిర్వహించే సీతారామ కళ్యాణం, రథోత్సవం తదితర ముఖ్య దినాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఎక్కడ కూడా చిన్న పొరపాటు జరగకూడదన్నాడు. వాహన నిలుపుదల ప్రదేశాలను, క్యూలైన్లను ప్రత్యేకంగా గమనించి అధికారులు జాగ్రత్తపడాలన్నాడు. వేసవి కాలం కావడం చేత బ్రహ్మోత్సవాలకు వస్తున్న భక్తులకు ముఖ్యంగా మంచినీటి సౌకర్యాలు, మజ్జిగ, అన్న ప్రసాదాలు క్రమం తప్పకుండా సక్రమంగా అందించాలన్నాడు. వాహన నిదుపు ప్రదేశాలను ముందుగా పరిశీలించాలన్నాడు. సీతారామ కళ్యాణానికి వస్తున్న భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నాడు. భక్తులు కూర్చుని కళ్యాణాన్ని వీక్షించే సమయంలో కేటాయించిన ప్రత్యేక గ్యాలరీలలోకి అన్న ప్రసాదాలు, మజ్జిగ ,మంచినీరు అందించాలన్నాడు. క్యూలైన్లో భద్రతా బలగాల పటిష్టత మెరుగుపరచుకొని ముఖ ద్వారాల వద్ద, తనిఖీలు నిర్వహించాలన్నాడు. అందు నిమిత్తం పోలీసు బలగాల నిఘా పెంచాలన్నాడు. భక్తులందరూ ప్రశాంత వాతావరణంలో సీతా రామ కళ్యాణాన్ని తిలకించి తరించాలన్నాడు. విచారణ కేంద్రాలు పోలీసు భద్రత భక్తుల రక్షణ అత్యంత ప్రాధాన్యంగా నిలవాలన్నాడు. పోలీసు బలగాలను గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మెరుగు పరచుకోవాలన్నాడు. పలు ప్రాంతాల నుంచి కళ్యాణానికి వస్తున్న భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఆర్టీసీ వాహనాలను ఏర్పాటు చేయాలని నిలుపుదల ప్రదేశాలను ముందుగా గమనించాలన్నాడు. క్యూలైన్ల వద్ద భక్తుల తొక్కిసలాటకు తావు లేకుండా పోలీసు బలగాలు కాపు కాయాలన్నాడు. అత్యంత ప్రధానంగా ఏప్రిల్ ఒకటో తేదీ సీతారామస్వామి కళ్యాణం రోజు ప్రభుత్వ లాంఛనంగా స్వామివారికి పట్టు వస్త్రాలు ముత్యాలు తలంబ్రాలు తీసుకురావడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు అధికారంగా రావడం జరుగుతుందని సమర్పించడం జరుగుతుందని భక్తుల, వాహన రద్దీ అత్యధికంగా ఉంటుందని పోలీసు భద్రత పటిష్టం చేయాలన్నాడు. మెడికల్ సదుపాయాలు, అంబులెన్స్, అగ్నిమాపక వాహన ఏర్పాట్లు చేసుకోవాలన్నాడు. కడప టౌన్ రైల్వే స్టేషన్ల నుండి ప్రత్యేక బస్సులు నడపాలన్నాడు. ఏది ఏమైనప్పటికీ టీటీడీ, క్షేత్రస్థాయి ఉన్నతాధికారులు కలిసికట్టుగా పనిచేసి కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా పూర్తి చేసి స్వామివారి ఆశీస్సులకు పాత్రులు కావాలని జగదభిరాముని కీర్తి ప్రతిష్టలను నలు దిశల వ్యాపింప చేయాలని ఈ సందర్భంగా సమావేశంలో అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఉప కలెక్టర్ నిధి మీనా, డి ఆర్వో విశ్వేశ్వర నాయుడు, రాజంపేట సబ్ కలెక్టర్ భావన తదితర టీటీడీ క్షేత్రస్థాయి ఉన్నతాధికారులు ఉన్నారు.

### వైభవంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి

# రథోత్సవం

: భక్తులతో కిక్కిరిసిన లక్ష్మీపాలెం







బద్వేల్ అర్బన్, మార్చి 5, ప్రభాతవార్త

బద్వేల్ మండలంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఘనంగా రథోత్సవం కార్యక్రమం నిర్వహించారు. మధ్య రథోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణంలో కళకళలాడింది. పరిసర గ్రామాల నుంచే కాకుండా దూర ప్రాంతాల నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం వేళల నుంచే ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని శోభాయమానంగా పూలతో అలంకరించి ఉత్సవ విగ్రహాలను రథంపై ప్రతిష్టించారు. వేద పండితులు వేద మంత్రోచ్చారణల నడుమ రథోత్సవాన్ని ప్రారంభించగా భక్తులు "గోవిందా గోవిందా" నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. రథాన్ని గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగించగా భక్తులు హారతులు ఇచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. మహిళలు కోలాటాలు, భజనలు చేస్తూ భక్తి గీతాలు ఆలపించగా కార్యక్రమం మరింత ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. చిన్నారులు, యువత కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. రథోత్సవాన్ని తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో ఆలయ కమిటీ భక్తులకు తాగునీరు, ప్రసాదం వంటి సౌకర్యాలు కల్పించింది. అలాగే ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అర్బన్ సి ఐ రామకృష్ణ, రూరల్ సిఐ కృష్ణయ్యలు ప్రతిష్ట బందోబస్తు నిర్వహించడంతో భక్తులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు మొగదలై భారద్వాజు మొగదలై శ్రవణ్ నేతృత్వంలో వేద పండితులు స్వామివారి ఉత్సవాన్ని వేలాది మంది భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా మంత్రోచ్చారణల మధ్య వేదమంత్రాల బ్రహ్మోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సత్య సంజీవ కుమార్ ఆలయ ధర్మకర్తలు కర్ణమడకల బీనా, మెంటా ప్రసన్న కిరణ్ కుమార్, నల్లి వీరమ్మ, సంపతి వెంకటసుబ్బయ్య, ఆనుగొంది ఓబులేసు, లక్ష్మమ్మ, చిన్న పీరయ్య, నాగయ్య గారి సిద్ధమ్మ, ఈవో రామలింగారెడ్డి పలు శాఖల అధికారులు పట్టణ పోలీసు అధికారులు ,భక్తులు పాల్గొన్నారు.

## తప్పిన పెను ప్రమాదం..

### పంట కాలువలోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు



రాజుపాళెం, మార్చి 05, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వెంగలాయపల్లె గ్రామ సమీపంలో ఆళ్లగడ్డ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న పంట కాలువలోకి దూసుకెళ్లింది. గురువారం మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో జరిగిన ఈ సంఘటనలో డ్రైవర్‌తో పాటు ప్రయాణికులకు గాయాలు తగిలాయి. ఆళ్లగడ్డ నుండి ప్రొద్దుటూరు వైపుకు వెళుతున్న ఆర్టీసీ బస్సు వెంగళాయపల్లె గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. బస్సు కాలువలోనే నిలిచిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ బస్సులో 22 మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సు ఒకవేళ బోల్తా పడి ఉండి ఉంటే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేది. బస్సు డ్రైవర్ పక్కన ఉన్న సింగల్ డోర్ ఉండడంతో అత్యవసర ద్వారాన్ని తెరిచి ప్రయాణికులు బయటకు వచ్చారు. ఈ సంఘటనతో బస్సులు ప్రయాణిస్తున్న ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. గాయాలు తగిలిన వారిని 108 అంబులెన్స్ ద్వారా మండల కేంద్రమైన రాజుపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి అక్కడి నుంచి ప్రొద్దుటూరులోని ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఈ సంఘటనలో డ్రైవర్ తో పాటు ఇద్దరు చిన్నారులు, వృద్ధురాలు, మరో మహిళకు గాయాలైనట్లు తెలుస్తోంది. సంఘటన స్థలాన్ని రాజుపాళెం ఎస్ఐ ప్రణయ్ కుమార్ రెడ్డి పరిశీలించారు.

## పరిశ్రమల పేరుతో దళితుల భూమి లాక్కొంటారా

### కలెక్టరేట్ వద్ద వ్యవసాయసంఘం నాయకులు ధర్నా

మదనపల్లె, మార్చి 5 ప్రభాతవార్త :



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న దృశ్యం

పరిశ్రమల పేరుతో దళితుల భూమి లాక్కొంటారా అంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుల పి.శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె మండల పరిధిలోని రెడ్డికోట వద్ద బలవంతపు భూసేకరణను వ్యతిరేకించడం జరుగుతుందన్నారు. మా భూములు లాక్కోవద్దూ, మా పొట్ట కొట్టవద్దంటూ నినాదాలు చేశారు. పేదల భూముల జోలికొ వస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. పాలకులు ఎవరైనా బడుగు బలహీన రైతులే ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల అభిప్రాయంతో సంబంధం లేకుండా భూములు సేకరించడానికి ప్రభుత్వం సిద్ధ పడడం దుర్మార్గం అన్నారు. వామపక్ష పార్టీలు పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 2013 భూసేకరణ చట్టం తెచ్చిందన్నారు. రైతులు అనుమతులు లేకుండా, భూములకు నోటీసులు ఇవ్వడం ద్వారా అధికారులు నిబంధనలు ఉల్లంఘించారన్నారు. గ్రామసభ తీర్మాణం చేయకుండానే ప్రాథమిక ప్రకటన చేయడం అభ్యంతకరమన్నారు. ఎన్నో ఏళ్ళుగా అనుభవిస్తున్న భూములను లాక్కోవడం దుర్మార్గం అన్నారు. అనంతరం కలెక్టర్ వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంల కార్మిక సంఘం జిల్లా నాయకులు సుదీర్‌కుమార్, రైతులు భాస్కర, శ్రీనివాసులు,వెంకటరమణ, శ్రీరాములు, నాగమల్లు, హరి, రమణమ్మ, రెడ్డమ్మలు పాల్గొన్నారు.

### భూసేకరణ, పరిహార పంపిణీ ప్రక్రియను

# పెండింగ్ లేకుండా పూర్తి చేయాలి



కడప, మార్చి 5 ప్రభాతవార్త:

జాతీయ రహదారుల విస్తరణ, సోలార్ పార్కుల ఏర్పాటు కోసం చేపట్టిన భూసేకరణ, పరిహార పంపిణీ ప్రక్రియలను పెండింగ్ లేకుండా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబందిత అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర రాజధాని నుండి రాష్ట్ర రెవెన్యూ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్, రాష్ట్ర భూ పరిపాలనా శాఖ (సీసీఎల్‌ఏ) ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మితో కలిసి.. నేషనల్ హైవేల విస్తరణ, నిర్మాణం కోసం భూసేకరణ చేసినప్పుడు, భూ యజమానులకు చెల్లించే పరిహారానికి సంబంధించి సంబంధిత జిల్లాల కలెక్టర్లు, జేసీ లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరితో పాటు జేసీ డా. నిధి మీనా హాజరయ్యారు. విసి ముగిసిన అనంతరం రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీసీఎల్‌ఏ ముఖ్య కార్యదర్శి వారి సూచనల మేరకు.. జిల్లాలో చేపట్టిన అన్ని రకాల భూసేకరణ పనులను వేగవంతం చేయాలన్నారు. దేశంలో రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయన్నారు. జాతీయ రహదారులు, ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటు కోసం అధికారులు భూసేకరణ చేసినప్పుడు, భూ యజమానులకు పరిహారం చెల్లించే ప్రక్రియలో భాగంగా భూసేకరణ కారణంగా భూ యజమానులు ఎదుర్కొనే నష్టాలకు పరిహారం చెల్లించడం, భూసేకరణ తర్వాత భూ యజమానులకు నిర్వహణ భత్యం చెల్లించడం, భూసేకరణ కారణంగా ప్రభావితమైన భూ యజమానులకు పరిహారం చెల్లింపునకు గల అర్హతలను రెవెన్యూ యంత్రాంగం అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా చేపట్టాలన్నారు. జిల్లా పరిధిలో ప్రభుత్వ, ప్రయివేటు, అటవీ శాఖకు చెందిన పలు భూములను కొనుగోలు చేసి భూములు కోల్పోయినవారికి పరిహారం కూడా ఇవ్వడం జరుగుతోందన్నారు. జాతీయ రహదారులు, రైల్వే లైన్ల నిర్మాణం, వాటి అభివృద్ధికి అదనంగా చేపడుతున్న భూసేకరణ పనులను వేగవంతం చేయడం జరుగుతోందన్నారు. రోడ్డు విస్తరణ, నెడ్ క్యాప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎనర్జీ ప్రాజెక్టు పనులకు సంబంధించిన ప్రతిపాదనలు, అనుమతులకు సంబంధించిన ఫైళ్లను రెవెన్యూ అధికారులు వేగవంతం చేయాలన్నారు. ఇంకా ఇంకనూ పెండింగ్ లోవున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ విసి కార్యక్రమంలో కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి ల్యాండ్ సర్వే శాఖ అధికారులు, సంబంది సెక్షన్ సూపరింటెండెంట్లు, రెవెన్యూ అధికారులు సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహిళా బధ్రతే పోలీసుల కర్తవ్యం



వేంపల్లె:మార్చి 05 ప్రభాతవార్త

మహిళల బధ్రతే పోలీసుల కర్తవ్యమని వేంపల్లె సీఐ టి.నరసింహులు అన్నారు. గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్లస్ విద్యార్థినిలతో మహిళల ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పోలీస్ శాఖ చేపట్టిన మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా స్థానిక నాల్గు రోడ్ల కూడలి వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం మానవహారం ఏర్పడి మహిళల బధ్రత, రక్షణ, ప్రాముఖ్యత తదితర అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మహిళలు ఆత్మస్తైర్యంతో అడుగు ముందుకేయాలని, సమాజంలోని అవకాశాలను అందుకుని ఆదర్శవంతంగా నిలవాలన్నారు. ఆపద సమయంలో ఉన్న మహిళలు భయం వీడి డయల్ 112, శక్తి యాప్ ద్వారా పోలీస్ రక్షణ పొందవచ్చున్నారు. మహిళలు, బాలికల బధ్రతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తోందన్నారు. అలాగే బాల్య వివాహాలు, మాదకద్రవ్య నిర్మూలన, సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్త, ఈవ్ టీజింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆడపిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరినప్పుడే మహిళా సాధికారత సాధ్యమని, దీనికి పోలీస్ శాఖ ఎల్లవేళలా ముందుంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్, జడ్పీ హెచ్ఎం నాగాంజనేయులు, పీజీటీ చెరుకూరు శ్రీనివాసులు, ఎస్సై తిరుపాల్ నాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేలో తప్పులు జరిగితే చర్యలు : ఆర్డీవో



మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాస్

పీలేరు మార్చి 05 ప్రభాతవార్త:

మ్యుటేషన్‌లు తిరస్కరిస్తే కారణాలు చూపాలని, అదేవిధంగా రీ సర్వేలో తప్పులు జరిగితే చర్యలు తీసుకుంటామని పీలేరు ఆర్డిఓ శ్రీనివాసులు స్పష్టం చేశారు. ప్రతి గురువారం పీలేరు ఆర్డిఓ కార్యాలయంలో పీలేరు, కంభం వారి పల్లి తహసిల్దార్‌లు వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదుల సంఖ్యలో మ్యుటేషన్‌లు తహసిల్దార్ కార్యాలయాల్లో పెండింగ్లో ఉన్నాయని ప్రజలే నేరుగా తమ దృష్టికి తెస్తున్నారని, ఇది ఏ మాత్రం మంచి వాతావరణం కాదని ఆర్డిఓ అన్నారు. భూములను ఒకరి పేరు నుంచి ఇంకొక పేరు పైకి మార్చుకోవడానికి రైతులు దరఖాస్తు చేసుకుంటే క్షేత్రస్థాయికి వెళ్లి దరఖాస్తుల ఆధారంగా విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేయాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో ఆలస్యం చేసిన నిరక్ష్యంగా వ్యవహరించిన చర్యలు తప్పవని ఆర్డీవో హెచ్చరించారు. కంభంవారిపల్లె, పీలేరు మండలంలో జరుగుతున్న రి సర్వేలో అనేక అవకతవకలు చోటు చేసుకున్నట్లు రైతులు ఫిర్యాదులు చేస్తున్నారని ఆర్డిఓ అన్నారు. రీ సర్వే పనులు తప్పులు తలకగా చేసిన నిరక్ష్యంగా వ్యవహరించిన చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ స్పష్టం చేశారు. పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో నెలకొని ఉన్న ఆక్రమణలు తొలగించాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోటపల్లి బాబు రెడ్డి పోలిశెట్టి సురేంద్రలు ఆర్డీవోకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీలేరు కేవలం తహసిల్దారులు, ఏవో సురేష్ పాల్గొన్నారు.

## రాచమల్లు కుమార్తె రిసెప్షన్‌లో పాల్గొన్న మాజీ సీఎం



ప్రొద్దుటూరు మార్చి 5 ప్రభాతవార్త

వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి కుమార్తె కృష్ణ కావ్య, వినీత్ రెడ్డిల రిసెప్షన్ కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గురువారం రాచమల్లు ప్రసాద్ రెడ్డి కుమార్తె కృష్ణ కావ్య, వినీత్ ల రిసెప్షన్ స్థానిక జమ్మలమడుగు బైపాస్ రోడ్డు వైవిఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా మైదానంలో ఏర్పాటు చేసిన వేదికలో ఆయన పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఉదయం 11:45 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న వైయస్ జగన్మోహన్ రెడ్డికి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఘన స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన రిసెప్షన్ వేదిక వద్దకు చేరుకున్నారు. రోడ్డు మార్గంలో పూలు చల్లుతూ జగన్మోహన్ రెడ్డికి ఆహ్వానం పలికారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రొద్దుటూరు రావడంతో వేలాది మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాడి పరిశ్రమే రైతన్నకు వెన్నుముక



సంబేపల్లి మార్చి 5 ప్రభాతవార్త

మనిషికి వెన్నెముక ఎంత పాడి పరిశ్రమె రైతన్నలకు వెన్నెముక లాంటిదని పాడి పరిశ్రమ ద్వారా రైతు ఆర్థికంగా ఎదగగలరని జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి గుణశేఖర్ పెళ్లై తెలిపారు. సంబేపల్లి మండలం శెట్టిపల్లి గ్రామం గాండ్లపల్లి నందు గురువారం ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ వారి సౌజన్యంతో లేగ దూడల ప్రదర్శన క్యాంపు నిర్వహించారు. క్యాంపు నందు 43 లేగా దూడలకు నట్టల నివారణ మందులు తాపించారు. 43 లేగ దూడలలో మేలైన దూడలను ఎంపిక చేసి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. చూడి పరీక్షలు నిర్వహించారు ఎదకురాని మరియు కట్టు నిలవని ఆవులకు పరీక్షలు నిర్వహించి ఎద నిలిచేలా చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ పశువులకు గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు తప్పక స్థాపించాలన్నారు. వేసవి కాలం వస్తోందని పశువులకు నీటి సమస్య లేకుండా నీటితొట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసంచాలకులు మాలకొండయ్య ఏడి శ్రీధర్‌రెడ్డి డాక్టర్ సుధాకర్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తవ్వకాలపై అధికారులకు పిర్యాదు



సుండుపల్లె, మార్చి 05,ప్రభాతవార్త:

మండలంలోని యర్రమనేనిపాళెం గ్రామం మజరా కుప్పగుట్టపల్లెకు పడమర దిశలో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన క్వారీ నుండి భారీగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని బాహుదా నది పరివాహక ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని సబ్ కలక్టర్ భావనకు, తహసీల్దార్ మహబూబ్ చాంద్, ఎస్సై హుస్సేన్ మరియు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి చప్పిడి. మహేష్ నాయుడు వీరికి జనసేన నాయకుడు రామా. శ్రీనివాస్ మరియు బిజెపి మండల అధ్యక్షుడు రమణ గౌడ్ ఇంకా కూటమి నాయకులు, ప్రజలు పిర్యాదు చేసారు.ప్రతిరోజూ వేలాది టిప్పర్లతో ఇసుక తరలింపుతో నదిలో భూగర్భ జలమట్టం తగ్గిపోవడంతో బోర్లు, ఫిల్టర్లలో నీరు అడుగంటిపోయిందని తెలిపారు. దీంతో త్రాగునీరు, సాగునీటి సమస్య తీవ్రంగా మారిందన్నారు. అలాగే ఇసుక టిప్పర్ల రాకపోకల వలన రహదారులు దెబ్బతిని ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. వెంటనే అక్రమ ఇసుక తవ్వకాలను నిలిపివేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## మహిళా చైతన్యానికే '2కే వాకథాన్'..



మదనపల్లెక్రైమ్, మార్చి 5 ప్రభాతవార్త.

ఆడబిడ్డల రక్షణే ప్రథమ కర్తవ్యంగా, వారి ఆత్మగౌరవానికి అండగా నిలిచేందుకు పోలీసు యంత్రాంగం నడుం బిగించింది. మహిళా భద్రతపై సమాజంలో విస్తృత అవగాహన కల్పించేందుకు ఈ నెల 8న ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, మదనపల్లి పట్టణంలో భారీ ఖి2కే వాకథాన్ఖి నిర్వహించనున్నట్లు ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన అడిషనల్ ఎస్పీ వెంకటాద్రితో కలసి ఆవిష్కరించారు. ఆదివారం ఉదయం 7గంటలకు మిషన్ కాంపౌండ్ నుంచి బీటీ కళాశాల మైదానం వరకు చైతన్య యాత్ర ప్రారంభమవుతుందన్నారు. మహిళలు ఇంట్లో ఎంత సురక్షితంగా ఉంటారో, బయట కూడా అంతే ధైర్యంగా తిరిగేలా భరోసా కల్పించడమే ఈ నడక లక్ష్యం అన్నారు. సుమారు 5 వేల మంది విద్యార్థినులు, గృహిణులు, ఉద్యోగినులు పాల్గొనేలా ఏర్పాట్లు చేశారు. మదనపల్లి పోలీసుల ఆధ్వర్యంలో, శక్తి టీమ్ సమన్వయంతో సాగే ఈచైతన్య యాత్రలో పాల్గొనే వారందరికీ తాగునీరు, అల్పాహార వసతి కల్పించడం జరుగుతుందన్నారు. ఉత్సాహంగా పాల్గొన్న వారిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి 10 ప్రత్యేక బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులతో పాటు పెద్ద సంఖ్యలో మహిళా పోలీసులు, శక్తి టీమ్ సభ్యులు పాల్గొంటారన్నారు. మహిళా శక్తిని చాటిచెప్పే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

## శనగల కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ

దువ్వూరు, మార్చి 05, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన దువ్వూరులో ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని ఉపాధి హామీ ప్రాజెక్టు మేనేజర్ అలాగే నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఆదిశేషారెడ్డి గురువారం తనిఖీ చేశారు. సందర్భంగా ఆయన శనగల కొనుగోలు కేంద్రానికి రైతుల వస్తున్నారా లేదా శనగలు ఎలా తూకాలు వేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. శనగల్లో గ్రేడింగ్, తేమశాతం, తూకాలు అలాగే అందుబాటులో గల గోదాములు గోన సంచులను గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఒక రైతు పిడి వద్దకు వచ్చి మాట్లాడుతూ ప్రతి రైతు వేలి ముద్రలు వేయాలంటే ఇబ్బందిగా ఉందని, కొంతమంది రైతులు స్థానికంగా లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బారెడ్డి, మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి, డీసీఎంఎస్ ప్రతినిధి రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆక్సిజన్ ప్లాంట్ల మధ్యనే కార్ల పార్కింగ్

మదనపల్లెక్రైమ్, మార్చి 5 ప్రభాతవార్త.



మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో భారీ సైజు ఆక్సిజన్ ప్లాంట్ లు ఉన్నాయి. ఈ ప్లాంట్ లకు అనించి పలువురు కార్లను పార్కింగ్ చేశారు. అలా చేయడం చాలా ప్రమాదం అని తెలిసినా పర్యవేక్షించాల్సిన ఆసుపత్రి సూపర్ వైజర్లు మిన్నుకుండి పోవడంతో భారీ ప్రమాదం పొంచి ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అసలే వేసవి కాలం, మండుతున్న ఎండలకు సాధారణ వాహనాలకు టైర్లు పేలడం, బ్యాటరీలు కాలిపోతున్న సంఘటనలు రోజు ఎక్కడో ఒక చోట జరుగు తుండటం తెలిసి కూడా జిల్లా ఆస్పత్రిలో అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. పొరపాటున ఏదైనా జరగరానిది జరిగి ఆక్సిజన్ సిలిండర్ల దగ్గర పేలుడు సంభవిస్తే చుట్టుపక్కల కాపురాలు ఉంటున్న ఇళ్లల్లో భారీగా ఆస్తి ప్రాణ నష్టం జరగవచ్చు. అంతేకాకుండా ఆక్సిజన్ సిలిండర్ల పక్కనే చిన్న పిల్లల వార్డు ఉండడం గమనార్హం. రోజు 20 నుంచి 50 మంది చిన్న పిల్లలు ఆ వార్డులో చికిత్సలు పొందుతున్నారు. పెట్రోల్ కార్ల గురించి వేరే చెప్పనక్కర లేదు. చేతులు కాలాక ఆకులు పట్టుకునే కంటే ప్రమాదం జరగకనె అధికారులు స్పందించి తగు జాగ్రత్త పడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## 150 మందికి గుండె వైద్య పరీక్షలు

దువ్వూరు, మార్చి 05, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన దువ్వూరులోని జై కిసాన్ జంక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరం నందు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో వ్యవసాయ అధికారి అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు రసాయనిక ఎరువులు, పురుగు మందులు అమ్ముతూ వారి ఆరోగ్య ప్రయోజనాలు కాపాడేందుకు ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం సంతోషదాయకం అన్నారు. రైతుల ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో వంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నాగేష్, రామాంజనేయులు అలాగే కంపెనీ ప్రతినిధులు శ్రీనివాసులు, గురువయ్యలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన

కడప క్రైం, మార్చి 5, ప్రభాతవార్త:

వన్‌టౌన్ పరిధిలోని పాతబస్టాండు వద్ద గురువారం సాయంత్రం వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనలను వివరించారు. సీట్ బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహనాలు సీజ్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించడం జరుగుతుందన్నారు. కంపెనీ ఫిట్టెడ్ సైలెన్సర్లు కాకుండా మార్చివేసి అధిక శబ్దం వచ్చి ధ్వని కాలుష్యం కలిగించే ఇతర సైలెన్సర్లు బిగించి నడిపే ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అందరూ తమ వంతు బాధ్యతగా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సహకరించాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కడప వన్‌టౌన్ ఎస్సై ప్రదీప్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంపీ అవినాష్ రెడ్డి

పులివెందుల, మార్చి 5, ప్రభాతవార్త :

పట్టణంలో ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో గురువారం కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు, యువకులు నాయకులను ఆత్మీయంగా స్వాగతించారు. రంజాన్ నెల పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో ఎంపీ అవినాష్ రెడ్డి ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో సౌహార్దం, ఐక్యత పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. అనంతరం ఇఫ్తార్ విందుకు హాజరై ముస్లిం సోదరులతో ముచ్చటించారు. ఇఫ్తార్ విందులో స్వయంగా ముస్లిం సోదరులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



## బాణసంచా గోడౌన్ తనిఖీ

లక్కిరెడ్డిపల్లి మార్చి 05 ప్రభాతవార్త



టపాసులు దుకాణానీ రెవెన్యూ, విద్యుత్ శాఖ, అగ్నిమాపక సిబ్బంది బాణసంచా గోడౌన్లపై మెరుపు దాడులు నిర్వహించారు. కాకినాడ జిల్లా వేట్ల పాలెంలోని బాణసంచా తయారీ పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనను దృష్టిలో ఉంచుకుని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని టపాసుల దుకాణాన్ని రెవెన్యూ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది జాయింట్ ఆపరేషన్ నిర్వహించారు. వీటికి సంబంధించిన బిల్లులను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ నిబంధనలను కనుగుణంగా టపాస్ తల గోడను నిర్వహించాలన్నారు అనంతరం వాటర్ ఫైరింగ్ ఫైర్ ఎగ్జిస్టింగ్ పలు పరికరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ క్రాంతి కుమార్, విద్యుత్‌శాఖ ఏఈ హరినాథ్ అగ్నిమాపక కేంద్ర అధికారి గుణశేఖర్‌రెడ్డి, ఏఎస్ఐ మస్తాన్, ఆర్ఐ రాజేష్, వీఆర్వో భార్గవ్ టపాస్‌లో యజమాని చంద్రశేఖర్ నాగేంద్ర పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ ఆత్మహత్య

పెద్దమండెం మార్చి 5 ప్రభాతవార్త



మండలంలోని కలుచర్ల కుమ్మరవీధిలో నివాసముంటున్న శ్రీలత 18 గురువారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇనుప కడ్డీకి చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. శ్రీలతతో సోమశేఖర్‌కు వివాహం జరిగి తొమ్మిది నెలలు గడుస్తుంది శ్రీలత 8 నెలల గర్భవతి అయితే సోమశేఖర వృత్తి నిత్య డ్రైవర్గా విధులు నిర్వహిస్తూ జీవిస్తున్నారు చిన్నాయన పెదనాయన అన్నదమ్ముల బిడ్డలు కలిసి కుమ్మర వీధిలో ఉమ్మడి కాపురం గా ఉన్నారు. అయితే గత కొన్ని నెలలుగా వేరు కాపురం పెట్టాలని భార్య భర్తను పలుమార్లు విన్నవించుకుంది అయితే భర్త కాన్పు తర్వాత వేరే కాపురం పెడతానని చెప్పడంతో మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడిందని వారి బంధువులు తెలిపారు అయితే ఈ విషయాన్ని పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొన ఎస్సై శ్రావణి తాసిల్దార్ తేజస్వి మృతదేహాన్ని పరిశీలించి పంచనామా నిమిత్తం రాయచోటి ప్రభుత్వ వసంత్రికి 108లో తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వైఎస్సార్సీపీ బలోపేతానికి కృషి

పీలేరు, మార్చి 05 ప్రభాతవార్త:



వైఎస్సార్సీపీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని పీలేరు నియోజకవర్గ పరిశీలకులు డి. ఉదయ్ కుమార్ అన్నారు. వైఎస్సార్సీపీ పీలేరు నియోజకవర్గ పరిశీలకులుగా మదనపల్లెకు చెందిన జెడ్పీటీసీ డి. ఉదయ్ కుమార్ ను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట్ మిథున్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని చెప్పారు.

## కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటం

పీలేరు, మార్చి 05 ప్రభాతవార్త:

ఆర్టీసీ కార్మికుల సమస్యలపై నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ) నిరంతర పోరాటం సాగిస్తోందని యూనియన్ నాయకులు అన్నారు. గురువారం స్థానిక డిపో ప్రాంగణంలో ఎన్ఎంయూ వ్యవస్థాపక అధ్యక్షులు పి. రామ్మోహన్‌రావు 21వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎంయూ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయూ జిల్లా కార్యదర్శి పి.ఎన్.ఎం. రాజు. నాయకులు సి.వి.రమణ, ఆదినారాయణ, ఎం.హెచ్. నాయుడు, వి.పి. నాయుడు. బి.ఆర్.బి. నాయక్, మహేశ్వర. మధు. ఆదిరెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే...

తంబళ్లపల్లె మార్చి 5 ప్రభాతవార్త :



వాహన చోదకులు మద్యం సేవించి వాహనం నడిపితే కఠినంగా వ్యవహరిస్తామని తస్మాత్ జాగ్రత్త అని ఎస్సై టి అనిల్ కుమార్ హెచ్చరించారు. గురువారం సాయంత్రం ఆయన క్రాస్ రోడ్ లో రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. హెల్మెట్ లేని ప్రయాణం, అతివేగం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం చేయరాదన్నారు. వాహనాలు నడిరోడ్డుపై ఉంచి పాదచారులు, వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. వాహన చోదకులు ఒరిజినల్ రికార్డులు దగ్గర ఉంచుకోవాలని రోడ్డు భద్రత సూచనలు కచ్చితంగా పాటించి తీరాలని హెచ్చరించారు. అదేవిధంగా సైబర్ నేరగాళ్ల చర్యలపై తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ ఉమామహేశ్వరరావు, జమీల్ భాష, రెడ్డప్ప, మునుస్వామి నాయక్, ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత కంటి మెగా వైద్య శిబిరం

గుర్రంకొండ, మార్చి 5, ప్రభాతవార్త



గుర్రంకొండలో తిరుపతికి చెందిన శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి వైద్య బృందములచే మెగా వైద్య శిబిరం నిర్వహించారు. గురువారం స్థానిక బస్టాండులోని అపోలో మెడికల్స్ ప్రక్కన నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో శుక్లాలు వున్న వారిని గుర్తించి వారికి ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరం జిల్లా అంధత్వనివారణ సంస్థ అన్నమయ్య జిల్లా మరియు అరవింద కంటి వైద్య బృందముచే ఈ కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరము నందు వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఈ వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని రీడో స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రీడో స్వచ్ఛంద సంస్థ ప్రదాన కార్యదర్శి డా. ఐలా ఈశ్వరయ్య, అరవింద కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది, పర ప్రజలు, రెండవ సంస్థ వాలంటీర్స్, సంస్థ అధ్యక్షులు పసల చంద్రశేకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోండి

వేంపల్లె మార్చి 05 ప్రభాతవార్త

వేంపల్లె మండలంలో ని గ్రామాల్లో ఈ వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకో వాలని భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరి ప్రసాద్ ఎంపీడీవో కులాయమ్మను కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి తాగునీటి సమస్యపై ఆమెకు వినతిపత్రం సమర్పించారు. ఈ వేసవిలో మండలంలోని వెలమవారివారి పల్లె, బక్కన్నగారి పల్లె, కత్తులూరు, రామిరెడ్డిపల్లి ఇతర ప్రాంతాల్లో సమస్య తలెత్తే అవకాశం ఉందన్నారు. వేంపల్లె లోని పలు ప్రాంతాల్లో తాగునీటి పైప్లైన్ లీకేజీలు ఉన్నాయని వాటిని సత్వరం మరమ్మతులు చేయించాలన్నారు. వేసవిలో కనీస అవసరమైన తాగునీటిని ప్రజలకు అందించి వారికి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్ కుమార్, మహిళా నాయకురాలు పుష్పలత నాయక్ పాల్గొన్నారు.

## ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి

రామసముద్రం మార్చి 5 ప్రభాతవార్త

మండలంలోని దిన్ని పల్లె సమీపంలో ఉన్న కస్తూరిభా గాంధీ పాఠశాలలో జూనియర్ ఇంటర్ మరియు 6వతరగతి ప్రవేశాలకు ఆన్ లైన్ నందు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మస్తాన్ బీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ 6 వ తరగతి 40,7 వతరగతి 5,8వతరగతి 0 9వ తరగతి 1ఇంటర్ మొదటి సంవత్సరం 40 సీట్లు సి ఈ సి గ్రూప్ లు కలదని ఆసక్తి కలవారు ఈ నెల 12 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## జనసేన ఉద్యమి" సభ్యత్వం కోసం పిలుపు

వేంపల్లె:మార్చి 05 ప్రభాతవార్త

సమాజంలో మార్పు తీసుకురావాలని ఆకాంక్ష ఉన్న ప్రతి ఒక్కరూ జనసేన పార్టీ నిర్వహిస్తున్న ఉద్యమి" సభ్యత్వ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నేత డా. దాసరి రవిశంకర్ పిలుపునిచ్చారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన మహా యజ్ఞంలో భాగంగా ఈ సభ్యత్వ కార్యక్రమం కొనసాగుతోందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన"ఉద్యమి" సభ్యత్వం తీసుకున్న వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే విధంగా ప్రమాద బీమా సదుపాయం కల్పించబడుతుందన్నారు. ప్రమాదవశాత్తు మరణం సంభవించిన పక్షంలో రూ.5 లక్షల వరకు బీమా వర్తిస్తుందని, ప్రమాదవశాత్తు రెండు కళ్ళు లేదా చేతులు, కాళ్లు కోల్పోయిన సందర్భంలో లేదా ఒక కన్నుతో పాటు ఒక చేయి లేదా కాలు కోల్పోయిన పక్షంలో కూడా రూ.5 లక్షల బీమా అందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం గురించి ప్రజలకు తెలియజేయాలని ఆయన కోరారు. ఉద్యమి సభ్యత్వం పొందదలచిన వారు 9440305962 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

## కేబుల్ వైరు చోరీ పోలీసులకు ఫిర్యాదు

ములకలచెరువు, మార్చి 5, ప్రభాతవార్త

పిటిఎం మండలంలోని రంగసముద్రం పంచాయతీ విసనకర్రవాండ్ల పల్లెకు చెందిన రైతు రాంబాబు రెడ్డి వ్యవసాయ పొలం వద్ద బోరు బావికి అమర్చిన కేబుల్ వైరు ఫీజు క్యారియర్ లు చోరీకి గురయ్యాయని పిటిఎం పోలీసులకు రైతు ఫిర్యాదు చేశాడు .అదేగ్రామానికి చెందిన ఓ మహిళా స్టారర్ పెట్టెను దోచుకెళ్లిన విషయం పోలీసులకు తెలుపగా మహిళను పోలీసులు మందలించి పంపారన్నారు. ప్రస్తుతం ఆ మహిళే చోరీకి పాల్పడి ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేశాడు.

## గంగమ్మకు వేలం పాటల ద్వారా ఆదాయం

బోయకొండ(చౌడేపల్లి), మార్చి 5 ప్రభాతవార్త

శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మ ఆలయంలో గురువారం వివిధ వనరులకు నిర్వహించిన వేలం పాటలో రూ. 3,08,61,000లు ఆదాయంగా సమకూరినట్లు ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం తెలిపారు. కొండపై కార్యాలయంలో సంవత్సర కాలం పాటు జరిగిన వేలం పాటలో కొబ్బరి చిప్పలు సేకరించుకొనే హక్కును హరిప్రసాద్ రూ. 54.70లక్షలు హెచ్చుగా పాడి దక్కించుకొన్నారు. తలనీలాలు సేకరించుకొనే హక్కును యాదగిరి రూ. 27.15 లక్షలు, పెద్దభోగం, చిన్నభోగం సేకరించుకొనే హక్కును గోపి రూ. 88.20 లక్షలు, టోల్గేట్ నిర్వహించుకొనే హక్కును రమణ రూ. 73లక్షలు 18శాతం జీఎస్టీ, చీరలు, రవికలు సేకరించుకొనే హక్కును గంగులప్ప రూ. 47.06 లక్షలు, మొబైల్‌ఫోన్‌లు, లగేజీ భద్రపరచుకొనే హక్కును కిరణ్ రూ. 18.50 లక్షలు హెచ్చుగా పాడి దక్కించుకొన్నారన్నారు. చిత్తూరు జిల్లా దేవాదాయధర్మాదాయశాఖ ఎసి చిట్టెమ్మ, ఆలయ అధికార, అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

## శాస్త్రీయ విజ్ఞానంతోనే విద్యార్థులకు భవిష్యత్తు

చౌడేపల్లి, మార్చి 5 ప్రభాతవార్త



గెలుపొందిన విద్యార్థితో అధికారులు

శాస్త్రీయ విజ్ఞానంతోనే విద్యార్థులకు భవిష్యత్తు వుంటుందని ఎంఇఓలు కేశవరెడ్డి, తిరుమలమ్మలన్నారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో నిత్య జీవితంలో విజ్ఞానం, విచిత్ర వస్త్ర వేషధారణలపై మండలస్థాయి పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహకాలందించారు. కోటూరు ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న గురుకార్తీక్ మండలస్థాయి మొదటి బహుమతి సాధించాడు. సీనియర్ విభాగంలో చౌడేపల్లి పాఠశాల నందు 7వ తరగతి చదువుతున్న మహమ్మద్‌యాసిన్, చారాల నుంచి మధుప్రియ, కీర్తి, పుదిపట్ల నుంచి చందన, మునిసాయి, ప్రశాంత్‌లు గెలుపొందారు. అదే విధంగా ఉపాధ్యాయుల సెమినార్‌లో నారాయణప్ప గెలుపొందారు. వీరు ఈనెల 6న ఉమ్మడి జిల్లాస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని అధికారులు తెలిపారు. బాబురమేష్, మురళి, రమణ, సుబ్రమణ్యం, ఆనంద్, తేజస్విని, అరుంధతి, పూర్ణిమ, వసంతలు పాల్గొన్నారు.

## ఉత్తమ బీఎల్‌వోగా రోహిణి

కలికిరి, మార్చి 5, ప్రభాతవార్త:

కలికిరి మండలం మర్రికుంటపల్లె పంచాయతీ వీఆర్ఏగా విధులు నిర్వహిస్తున్న తనుకు రోహిణి మర్రికుంటపల్లె పంచాయతీ పోలింగ్ బూత్ 178లో బీఎల్‌వోగా విధులు నిర్వహిస్తూ ఎలక్ట్రోర్ మ్యాపింగ్‌లో 94.35% చేసి ఉత్తమ బీఎల్‌వోగా ఎంపికయ్యారు. దీంతో కలికిరి తహసీల్దార్ సయిద్ అహ్మద్ బీఎల్‌వో రోహిణికి ప్రశంసా పత్రం అందించి అభినందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని పంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ బీఎల్ఓ రోహినిని ఆదర్శంగా తీసుకొని విధులు నిర్వహించాలని తహసీల్దారు పేర్కొన్నారు.

## పోక్సో చట్టంపై విద్యార్థినిలకు అవగాహన

కలికిరి, మార్చి 5, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత బాలికల పాఠశాలలో గురువారం పీలేరు శక్తి టీం ఆధ్వర్యంలో పోక్సో చట్టం అదే విధంగా బాల్య వివాహాలపై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు 112, 1098 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. బాల్య వివాహాల వలన కలిగే నష్టాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు సుధాకర్, శోభారాణి, దుర్గా, రాజేష్, కలికిరి పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న సంస్కరణలు

మైదుకూరు, మార్చి 05, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం రకరకాల సంస్కరణలు, విధానాలతో విద్యారంగం నిర్వీర్యం అవుతున్నదని ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు మల్లు రఘునాథ రెడ్డి తెలిపారు. మైదుకూరు ఎం.ఆర్.సి నందు రీజనల్ కన్వీనర్ రమణయ్య అధ్యక్షతన జరిగిన ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల జిల్లా విద్యాశాఖాధికారులు తీసుకోవాల్సిన నిర్ణయాలను కూడా అమరావతి నుండే తీసుకోవడం భావ్యం కాదని, అలా చేయడం వల్ల విద్యాశాఖాధికారుల వ్యవస్థను అభానుపాలు చేయడమేనని అన్నారు. ప్రస్తుత అసెస్మెంట్ విధానాలు విద్యార్థుల మానసిక స్థాయిని మించి వుండడం వల్ల,విద్యార్థులు మానసికంగా శారీరకంగా కుంగి పోతున్నారన్నారు. జిల్లాల్లోని డి.సి.ఈ.బి ల ద్వారా స్థానిక ఉపాధ్యాయులతో ఫార్మేటివ్ అసెస్మెంట్ ప్రశ్న పత్రాలను రూపొందించి వాటిని జిల్లాల్లోని పాఠశాలలకు సరఫరా చేయొచ్చని తెలిపారు.అదేవిధంగా ఉద్యోగ ఉపాధ్యాయ పేనషనర్లకు రావలసిన ఆర్థిక పరమైన బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాల కొండయ్య, ఎస్.టి.యు నాయకులు చంద్ర శేఖర్,వెంకటేశ్వర్లు,సురేష్, మల్లేశ్వర రెడ్డి, ఈశ్వరయ్య, మనోహర్,నారాయణ ప్రసాద్, నాగరాజ కుమార్,విజయుడు, నరసింహ రాజు, రవీంద్రరెడ్డి, రామచంద్ర, విజయ నరసింహరాజు, రమణ పాల్గొన్నారు.



## లింగాలకుంట క్రాస్ వద్ద రోడ్డు ప్రమాదం

బద్వేల్ అర్బన్ ,మార్చి 5, ప్రభాతవార్త



కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలోని అట్లూరు మండలం లింగాలకుంట క్రాస్ వద్ద గురువారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న ఆటో టైరు అకస్మాత్తుగా పేలిపోవడంతో ఆటో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న పదిమందికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ సమయంలో అటుగా వెళ్తున్న కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ప్రమాదాన్ని గమనించి వెంటనే స్పందించారు. క్షతగాత్రులను తన వాహనంలో హుటాహుటిన బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికు తరలించారు. గాయపడిన వారిని మరో ఆటోలో ఆసుపత్రికి చేరేలా ఏర్పాట్లు చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సూర్యనారాయణ రెడ్డి సూచించారు. ప్రమాదంలో గాయపడిన వారికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

## హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి



కడప క్రైం, మార్చి 5, ప్రభాతవార్త:

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన తనిఖీల్లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 303 మందిపై కేసులు నమోదు చేసి రూ.91818 జరిమానా విధించడం జరిగిందన్నారు. రాంగ్‌రూట్ డ్రైవింగ్ ప్రమాదకరమని రాంగ్ రూట్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్లలో వెళ్లే వారు సీటు బెల్టు తప్పక ధరించాలన్నారు.

## ప్రమాదానికి గురైన వ్యక్తికి వైద్యం

బద్వేల్ అర్బన్ మార్చి 05 ప్రభాతవార్త :



బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ రితేష్ రెడ్డి బుధవారం ఉదయం నియోజకవర్గ పరిధిలో పలు కార్యక్రమాలకు వారు కారులో బయలుదేరి ప్రయాణిస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదానికి గురై రక్తపు మడుగులో పడి ఉన్న ఒక వ్యక్తిని చూసి వారి మనసు చలించి వారి వాహనాన్ని ఆపి తీవ్రమైన కాలు గాయంతో బాధపడుతున్న ఆ వ్యక్తిని పరామర్శించి తక్షణమే వారిని ప్రత్యేక వాహనంలో హాస్పిటల్‌కు తరలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని రితేష్ రెడ్డి డాక్టర్లకు సూచించారు, అనుకోకుండా రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు సకాలంలో వారిని హాస్పిటల్కు తరలించి అవసరమైన వైద్య సేవలు అందించడం మన బాధ్యత అని వారు తెలిపారు, సకాలంలో రోడ్డు ప్రమాదంలోని రక్తపు మడుగులో ఉన్న వ్యక్తిని ఆటోలో తరలించి వైద్యం అందించడం వలన స్థానికంగా ఉన్నటువంటి పలువులు రితీష్ రెడ్డి మానవత్వానికి పలువురు ధన్యవాదాలు తెలిపారు. పలువురు టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## పటిష్టమైన పోలీసు బందోబస్తు

కడప క్రైం, మార్చి 5, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగాఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు అధికారులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలు ఆవరణలో బయట వ్యక్తులు లేకుండా చర్యలు తీసుకున్నారు.

పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయించేలా చర్యలు చేపట్టారు. సెంటర్ల వద్ద సీఐలు, ఎస్సైలతో పాటు పోలీసు సిబ్బందిని నియమించి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. సెంటర్ల వద్ద మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకుండా కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించారు.

అలాగే ప్రశ్నాపత్రాల రవాణా భద్రతా పరంగా ప్రత్యేక ఎస్కార్ట్ ఏర్పాటు చేశారు. సెంటర్ల పరిసర ప్రాంతాలలో అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసి ఎలాంటి ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకున్నారు.

పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు, సంఘటనలు తలెత్తకుండా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని జిల్లా ఎస్పీ సూచించారు.


**CHANGE OF MINOR NAME**

I, POLU VENKATA SUBBA REDDY, R/o Door No.7/288-13B, BHAGYA NAGAR COLONY, KADAPA, CUDDAPAH(Dist)-516001, A.P. I have Changed my minor child name from POLU SAI ISHITHAREDDY (OLD NAME) to ISHITHA POLU(NEW NAME) for all purposes.

**పాస్‌పోర్ట్ పోయినది**

యలకచర్ల ప్రమీల రాణి, భర్త వై.సుబ్బరాయుడు, ఎస్.ఉప్పరపల్లి విలేజ్ పోస్టు, రైల్వేకోడూరు మం॥, తిరుపతి జిల్లా. నా పాసుపోర్టు నెంబర్ **S2649185.** నా పాస్పోర్టు రైల్వేకోడూరులోని జిరాక్స్ సెంటర్‌కు పోతుండగా పోయినది. దొరికినచో పై అడ్రస్కు తెలుపగలరు.

**పాస్‌పోర్ట్ పోయినది**

బత్తల నాగేంద్ర, తండ్రి బత్తల శ్రీరాములు, డోర్ నెంబర్ 4/21, కొండా వాండ్లపల్లి, దప్పేపల్లి గ్రామం, లక్కిరెడ్డిపల్లి మండలం, అన్నమయ్య జిల్లా-516257. పాస్‌పోర్ట్ నెంబర్ : **N3099142** నెంబర్ గల పాస్ పోర్ట్ పోయినది. దొరికినచో ఈ క్రింది నెంబర్ **8008382882**కు గాని పై అడ్రస్కు గాని తెలుపగలరు.

**పెన్షన్ ఆర్డర్ బుక్కు పోయినది**

కసిరెడ్డి ఓబుల్ సుబ్బమ్మ, భర్త: ఓబుల్ సుబ్బారెడ్డి (లేట్) ఇంటి అడ్రస్: గోరంచెరువు గ్రామం, మజరా కలిమిరెడ్డిగారిపల్లి, గాలివీడు (మం), అన్నమయ్య (జిల్లా) ఏ.పి., నా ఒరిజినల్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ పుస్తకం పోయినది. **14/01906259 PPO. ID No 80390472** నా భర్త చనిపోయినందున పెన్షన్ నా పేరు పై బదిలీ చేయుటకు ఒరిజినల్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కోసం వెతికగా ఎక్కడ కనిపించలేదు. దొరికిన వారు పై అడ్రస్‌కు తెలియజేయగలరు.

**IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE KADAPA**
**T.O.P.NO. 7/2025**

Lanka Ravi, S/o Purusotham, R/o.D/No.25/35,Vasanthapeta, Produttur town and mandal, Kadapa Dist. ...Petitioner

Vs

1) Koruguntlapalli Jaker Hussain, S/o k Basha died his LRs are No 2 to 4
2) K.Khadirun, W/o late Jakeer Hussain, aged 52 years,
3) K.Karishma, D/o late Jakeer Hussain, aged 35 years,
4) K.Iqbal, S/o late Jakeer Hussain, aged about 32 years,
All are Residing D/no: 2/1049, Ice Factory Street, Nagarajupeta, Kadapa City, Y.S.R.Kadapa Dist.
5) S.Mahaboob Basha, S/o S.Nooran Saheb, aged about 65 years, R/o D.No.: Vasanthapeta, Produttur town, Y.S.R. Kadapa Dist.
6) K Jubeda, W/o late Khadim Sa, aged 59 years, R/o D/no 20/535-1, back side of D.No.25/535, near LIC Office, Proddutur town, Y.S.R. Kadapa Dist.
7) Khadar Basha @ Jalali, S/o late Khadim Sa, aged 43 years, R/o D/No 20/535-1 back side of the D/No 25/535, near LIC Office, Proddutur town, Y.S.R Kadapa Dist. ...Respondents

నోటీసు

పై దావాలో పై పేర్కొన్న పిటీషనర్, రెస్పాండెంట్ల పైన (No 2 to 7) పై పేర్కొన్న కోర్టులో ప్రొద్దుటూరు రాజశ్రీ ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో ఉన్న దావా 219/2017 ను ప్రొద్దుటూరు రాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో ఉన్న దావా నెం 352/2016 లోనికి ట్రాన్స్‌ఫర్ చేయుటకుగాను పిటీషన్ వేసి ఉంటున్నారు పై దావాలో 25.03.2026వ తేదీన ఉదయం 10.30గం॥లకు పేర్కొన్న కోర్టులో ప్రతివాదులైన మీయొక్క హాజరుకు వాయిదా ఉంటూ ఉన్నది. కావున సదరు తేదీన పై పేర్కొన్న కోర్టులో పై పేర్కొన్న సమయమున మీరు స్వయంగా గాని లేదా మీ న్యాయవాది ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోన గలరు లేనంతట మీ పరోక్షముగా తీర్మానించబడును.

దద్దనాల ప్రవీణ్, BA.B.L., Advocate, Cell: 9866936750

## ఆప్‌కి ఆవాజ్ రంజాన్ కిట్లు పంపిణి

లక్కిరెడ్డిపల్లి మార్చి 05 ప్రభాతవార్త



మానవతా మూర్తి ఒక దాత ఇచ్చిన సహాయంతో రంజాన్ తోఫా కిట్లను ఆప్‌కి ఆవాజ్ ఆ ధ్వర్యంలో గురువారం మండలంలోని కొండవాళ్ళపల్లెలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొనీ ముస్లిం పేదలకు రంజాన్ రేషన్ కిట్లను పంపిణీ చేయటం జరిగిందని కమిటీ రాష్ట్ర కార్యదర్శి మక్బూల్ బాషా తెలియజేశారు. ఈ సందర్భంగా మక్బూల్ భాష మాట్లాడుతూ రంజాన్ మాసంలో చాలామంది పట్టణ ప్రాంతంలోనే రంజాన్ రేషన్ పంపిణీ కార్యక్రమాలు చేస్తూ ఉంటారన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వమే రంజాన్ తోఫాను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. తాము 10 కిలోల బియ్యం, గోధుమ పిండి, నూనె, రవ్వ, చక్కర,పసుపు, ధనియాల పొడి, మిర్చి పొడి, చింతపండు, సేమియాలు, బాదంపప్పు, కాజు, నెయ్యి తో కూడిన కిట్టును అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్ కి ఆవాజ్ కమిటీ జిల్లా నాయకులు అన్వర్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ తౌఫా పథకాన్ని పునరుద్ధరించాలి

పీలేరు మార్చి 05 ప్రభాతవార్త:



పవిత్రమైన రంజాన్ మాసం ముస్లిం సమాజానికి అత్యంత ఆధ్యాత్మికమైనది. ఈ నేపథ్యంలో గతంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేసిన రంజాన్ తౌఫా పథకం పేద,మధ్యతరగతి ముస్లిం కుటుంబాలకు ఎంతో ఉపశమనాన్ని కలిగించిందని అన్నమయ్య జిల్లా డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బోదీషా వలి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రంజాన్ ఉపవాసాల సమయంలో పేద ముస్లిం కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం అందించిన రంజాన్ తౌఫా ద్వారా బియ్యం, ఖర్జూరాలు, చక్కెర వంటి నిత్యావసర సరుకులు అందించబడేవని ఆయన గుర్తు చేశారు. రంజాన్ వంటి పవిత్రమైన సమయంలో ప్రభుత్వం ఈ పథకాన్ని తిరిగి అమలు చేస్తే ముస్లిం సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ పథకం అమలు చేయడం ద్వారా సామాజిక సమానత్వం, సౌహార్దం మరియు ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## వాలీబాల్ పోటీల్లో శివకోటి ప్రతిభ

నందలూరు, మార్చి 5, ప్రభాతవార్త :



మీరట్‌లో జరుగుతున్న 14వ జాతీయ స్థాయి పారాసిటింగ్ వాలీబాల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి బంగారు పతకం సాధించింది. ఫైనల్లో ఏపీ కర్ణాటక రాష్ట్రంపై గెలిచింది. పోటీల్లో 22 రాష్ట్రాలు పాల్గొన్నాయి. ఆరంభం నుంచి ఆంధ్రప్రదేశ్ జట్టు ఆత్మవిశ్వాసంతో ఆడి ఫైనల్‌కి చేరుకుంది. ఆంధ్ర పారా సిట్టింగ్ వాలీబాల్ జట్టు ఫైనల్‌లో విజయం సాధించడంలో పారా వాలీబాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బోడపాటి శివధత్ హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రజట్టు ఆడిన ఐదు మ్యాచ్లోనూ అత్యద్భుతమైన ప్రదర్శన కనపరిచి, కీలకమైన సమయాల్లో జట్టును లీడ్లోకి తీసుకెళ్తూ ముందుండి విజయపతాకంలో నడిపించిన నందలూరు శివకోటిని అభినందించారు.

## ఎంపీ, ఎంపీపీ రాజీనామా చేయాలి

నందలూరు, మార్చి 5, ప్రభాతవార్త:



మేడా ఇంటి పేరు పెట్టుకొని కొందరు నాయకులు ప్రజాసేవ పేరుతో డీకేటి భూములు దోచువడంలో బడా నాయకులుగా మారారని టీడీపీ నాయకులు ధ్వజమెత్తారు. దౌర్జన్యంగా పేదలకు చెందవలసిన ప్రభుత్వ డీకేటి భూములు కాజేసినందుకు నైతిక బాధ్యత వహిస్తూ రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, నందలూరు ఎంపీపీ మేడ విజయ భాస్కర్ రెడ్డి లు రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. నందలూరు మండల టిడిపి అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, సింగిల్ విండో అధ్యక్షులు పసుపులేటి ప్రవీణ్ కుమార్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎద్దుల విజయసాగర్ నందలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారాన్ని అడ్డం పెట్టుకొని పేదలకు చెందాల్సిన భూమిని కాజేసిందని ఆరోపించారు. రాజ్యసభసభ్యులు రఘునాథ్‌రెడ్డి తమ్ముడు మేడా మధుసూదన్‌రెడ్డి పేరుతో 18 ఎకరాలు, మేడా రఘునాథరెడ్డి పేరుతో మూడు ఎకరాలు, నందలూరు ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి కుటుంబం పేరిట 23 ఎకరాలు,మిగతా కుటుంబ సభ్యులకు మొత్తం 112 ఎకరాలు డీకేటి భూమిని అక్రమంగా ఆన్లైన్ చేసుకొని దొంగ దారిలో కొన్ని భూములను రిజిస్ట్రేషన్ చేసుకుని అనుభవిస్తున్నారని విమర్శించారు. వాటిని కూటమి ప్రభుత్వం మొత్తం112 ఎకరాల భూమిని ఆన్లైన్ రద్దుచేసి రిజిస్టర్ కూడా రద్దు చేసిందన్నారు. కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి తాటి సుబ్బరాయుడు, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జ్యోతి శివ, నందలూరు సర్పంచ్ మోడపోతుల రాము, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జంబు సూర్యనారాయణ, నాగిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు గంధం గంగాధర్, మండల నాయకులు నారపు శెట్టి శివ, చామంతి పెంచలయ్య, గంగనపల్లి శ్రీనివాసులు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నీటి వినియోగం తగ్గించాలి

వ్యవసాయ అధికారి శివనారాయణ

నిమ్మనపల్లె మార్చి 5 ప్రభాతవార్త :



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

భూగర్భ జలాలు అడుగంటకుండా నీటి వినియోగాన్ని తగ్గించాలని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. నీటి సంరక్షణ కోసం రైతులు పంటల సాగు విధానంలో మార్పు చేయాలని స్థానిక అధికారులు సూచించారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూగర్భ జలాలు వేగంగా తగ్గిపోతున్న నేపథ్యంలో వరిపంటను తగ్గించి తక్కువ నీటితో సాగు అయ్యే పంటలను సాగు చేయాలన్నారు. ప్రధానంగా పప్పుదాన్యాలైన కందులు, పెసర్లు, జొన్న, రాగి,సజ్జ, మొక్కజొన్న లాంటి పంటలను సాగు చేస్తే తక్కువ నీటితో రైతులకు మంచి ఆదాయం వస్తుందన్నారు. ఎరువుల వినియోగం కూడా తగ్గుతుందన్నారు. భవిష్యత్తు తరాలకు నీటిని అందించాలంటే ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా వరిసాగును నియంత్రించి తక్కువ నీటి పంటలను ప్రోత్సహించాలన్నారు.

## సైబర్ క్రైమ్ గురించి అవగాహన

కలసపాడు, మార్చి 5 ప్రభాతవార్త:

మండలంలోని స్థానిక ఎస్.కె కళాశాలలో కలసపాడు ఎస్సై సుభాన్ విద్యార్థులకు గురువారం సైబర్ క్రైమ్, విద్యార్థుల భద్రత కార్యక్రమాల గురించి 112, తదితర వాటిపై అవగాహన కల్పించారు. సమాజంలో విద్యార్థులు ఏ విధంగా నడుచుకోవాలది వారికి వివరించారు. అదేవిధంగా మహిళల పట్ల సమాజంలో ఏ విధంగా నడుచుకోవాలని తగిన సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో ఖాద్రి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## పందులు సైర్వ విహారం..

యర్రగుంట్ల మార్చి 5 ప్రభాతవార్త:



పట్టణంలో పందులు సైర్వ విహారం చేస్తున్నాయి. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పందులను ఊరికి దూరంగా పెంచుకోవాలని నిబంధనలు ఉన్నప్పటికీ పెంపకం దారులు వాటిని ఎక్కడపడితే అక్కడ వదిలేస్తున్నారు. దీంతో జనావాసాల మధ్య తిరుగుతూ నడుచుకుంటూ వెళ్లే చిన్నపిల్లలపై దాడికి యత్నిస్తున్నాయి. పందుల పెంపక దారులకు మున్సిపల్ అధికారులు ఎన్నిసార్లు హెచ్చరించిన వాటి నివారించడం లేదు అధికారులు కఠినంగా వ్యవహరించి తగు చర్యలు తీసుకుంటేనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని స్థానికులు కోరుతున్నారు.

## వడదెబ్బ, నోటి క్యాన్సర్ పై అవగాహన

తొండూరు మార్చి 5 ప్రభాతవార్త:



మండలంలోని ఇనగలూరు గ్రామంలో 104 సేవలు ఎన్టీఆర్ వైద్య సేవలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టరు సుభాషిణి పాల్గొన్నారు. సాధారణ వ్యాధులతో పాటు రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వ్యాధులకు పరీక్షలు మరియు మందులు అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం ప్రారంభమవుచున్నందున వడ దెబ్బ గురించి అవగాహన కల్పించాలని, నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షల కొరకు రిమ్స్ మెడికల్ కాలేజీ కడపకు తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య, సమాజ ఆరోగ్య అధికారిని శిరీష, ఆరోగ్య కార్యకర్త మధుర 104 వాహన సిబ్బంది సూరి, రవి ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను జయప్రదం చేయండి

శ్రీ వెంకటేశ్వర విద్యాసంస్థల చైర్మన్ ఓబుల్ రెడ్డి,

మైదుకూరు, మార్చి 05, ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీ శుక్రవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపిన శ్రీ వెంకటేశ్వర విద్యాసంస్థల చైర్మన్ దుగ్గిరెడ్డి ఓబుల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిరుద్యోగ యువతి యువకులు ముందుగా తమ పేరు నమోదు చేసుకోవాలని నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా ఈ మెగా జాబ్ మేళా నిర్వహణ, ఈ జాబ్ మేళాలో పాల్గొనే నిరుద్యోగులు ఫార్మల్ డ్రెస్, రిజిస్ట్రేషన్ నమోదు, వారి బయోడేటా, సర్టిఫికెట్లు వెంట తీసుకొని రావాలని వివరాలకు సతీష్ 81796 43625 శివకృష్ణ 9398347860 సంప్రదించవచ్చు,

## పదోన్నతులకు సీనియారిటీ జాబితా విడుదల

ఎడ్యుకేషన్ మార్చి 5 ప్రభాతవార్త :

జిల్లాలో ప్రభుత్వ, జిల్లా పరిషత్, మునిసిపల్ కార్పొరేషన్ కడప మరియు ప్రొద్దుటూరు మునిసిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు మరియు తత్సమాన కేటగిరీలకు సంబంధించిన సీనియారిటీ జాబితాను జిల్లా విద్యాశాఖ విడుదల చేసింది. ఈ జాబితా ఆధారంగా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల నుండి పాఠశాల సహాయకులుగా, అలాగే పాఠశాల సహాయకుల నుండి ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు కల్పించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. ఉపాధ్యాయుల సమాచార వ్యవస్థ ఆధారంగా సబ్జెక్టుల వారీగా సీనియారిటీ జాబితాను సిద్ధం చేసి జిల్లా విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్ www.kadapadeo.in లో పొందుపరిచారు. సదరు సీనియారిటీ జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్న ఉపాధ్యాయులు సరైన ఆధారాలతో వ్రాత పూర్వకంగా మార్చి 7, 2026 సాయంత్రం 5 గంటలలోపు కడపలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని అధికారులు సూచించారు. అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం తుది సీనియారిటీ జాబితా విడుదల చేసి పదోన్నతుల ప్రక్రియను కొనసాగించనున్నట్లు తెలిపారు.

## 8న లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవం

పెద్దమండెం మార్చి 5 ప్రభాతవార్త

మండలంలోని ఆపేపల్లి పంచాయతీలో ఏకశిలగుట్టపై వెలసిన లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవం నిర్వహించబడుతుందని ఆలయ ధర్మకర్త మిర్యాల మహేంద్ర తెలిపారు. ఉదయం అభిషేకం తీర్థప్రసాదాలు రాత్రికి కళ్యాణోత్సవంకు భక్తులు విశేషంగా పాల్గొంటారు. ఇచ్చట కోనేరులో స్నానం ఆశ్రయించిన వ్యాధులు నయం అవుతావని ప్రజల నమ్మకం. దీంతో చుట్టుపక్కల గ్రామాల వారు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు మొక్కుబడులు నేర్చుకుంటారూ ఇక్కడ వచ్చింది అందరి భక్తులకు ఉచిత భోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఫణీంద్ర ఆచార్యులు అలంకార నిర్వాహకులు వివిఎస్ రామ్మోహన్ కార్యనిర్వధకారి మునిరాజు ఈవో ఆలయ కార్యకర్తలు కావలి శివయ్య కావలి శ్రీనివాసులు బాణాస శివరామకృష్ణయ్య ఒకల శ్రీనివాసులు కోట ప్రభాకర్ కోట కిరణ్‌కుమార్ ఉన్నారు.

## అవినీతి అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరపాలి

ఎడ్యుకేషన్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :

విద్యాశాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ప్రభుత్వం వెంటనే స్పందించి డిఈఓ అవినీతిపై విజిలెన్స్ విభాగంతో సమగ్ర విచారణ జరపాలని పిఎస్‌యు ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె. సుబ్బరాయుడు, డిమాండ్ చేశారు. కడప జిల్లా విద్యా శాఖ ఇంచార్జి డిఈఓగా శంసుద్దీన్ భాద్యత తీసుకున్నపటి నుండి అనేక రకాల అవినీతి అక్రమాలుకు పాల్పడం జరిగినట్లు ప్రచారం జరుగుతుంది అన్నారు. ప్రధానంగా డిసిఇబి నిధుల వినియోగంలో భారీ అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో వాటిపై పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టి నిజానిజాలు బయటపెట్టాలని వారు కోరారు. కావున ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ సంధించి డిఈఓ అక్రలపై సమగ్ర విచారణ జరిపించి సస్పెండ్ చేసి రెగ్యులర్ డిఈఓను నియమించాలని కోరారు. ఈ విషయంపై పాఠశాల కమిషనర్ కార్యాలయంలో కూడా పిర్యాదు చేసినట్లు తెలిపారు. భవిష్యత్ జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఎస్‌యు నాయకులు నరేంద్ర, పవన్, అశోక్, రాము పాల్గొన్నారు.

## అనుమతులు లేని ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి

డిఎంఅండ్‌హెచ్‌ఓకు బివైఎస్ నాయకులు వినతి

మదనపల్లె, మార్చి 5 ప్రభాతవార్త :



డిఎంఅండ్‌హెచ్‌ఓకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారికి బహుజన యువసేన అధ్యక్షులు పునిత్ కుమార్ విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో వైద్యం పేరుతో సామాన్య ప్రజలను కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు నిలువుదోపిడి చేస్తున్నాయన్నారు. రిజిస్ట్రేషన్లు, లైసెన్స్‌లు, సర్టిఫికెట్లు, అర్హతలేని డాక్టర్లు నిర్వహిస్తున్న ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలన్నారు. పలు ఆసుపత్రుల్లో ఎటువంటి అధికార రిజిస్ట్రేషన్లు, కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు లేకుండానే దర్జాగా నడుస్తున్నాయన్నారు. చిన్న చిన్న జబ్బులకే రోగుల నుంచి వేలాది రుపాయలు వసూలు చేస్తున్నారన్నారు. జిల్లా వైద్యాధికారులు పట్టణంలో అనుమతులు లేని ఆసుపత్రులపై తనిఖీలు నిర్వహించి సీజ్ చేయాలన్నారు. ప్రతి ఆసుపత్రిల్లో చికిత్సల ధరల పట్టికను ప్రజలకు కనిపించేలా ప్రదర్శించాలన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వస్తేనే సాధికారత

రాజంపేట, మార్చి5 ప్రభాతవార్త



అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో విద్యార్థుల వాక్‌థాన్

మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడం ద్వారానే వారికి సాధికారత సఫలం అవుతుందని అన్నమాచార్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ ఈ సాయి బాబా రెడ్డి పేర్కొన్నారు. సమాజాభివృద్ధికి మహిళా సాధికారత ఎంతో అవసరమన్నారు. గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సాధికారత, భద్రత,రక్షణపై అవగాహన కల్పించేందుకు అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ప్రత్యేక వాక్‌థాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళల భద్రత, హక్కులు మరియు సమాజంలో మహిళల పాత్రపై అవగాహన పెంపొందించే సందేశాలను ప్రజలకు చేరవేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన మన్నూరు సిఐ ఎస్.లింగప్ప మాట్లాడుతూమహిళల భద్రత, స్వీయ రక్షణపై అవగాహన పెంపొందించడం ప్రతి విద్యాసంస్థ బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా. ఎన్. మల్లికార్జున రావు, ఏఈటీఎస్ వైఫ్ చైర్మన్ సి. యెల్లారెడ్డి, ఏఐటీఎస్ రాజంపేట ప్రిన్సిపాల్ డా. ఎస్.ఎం.వి. నారాయణ, అన్నమాచార్య విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, డీన్స్, హెచ్‌ఓడీలు, మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ డా. వి. మోనేశ్వరి, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డా. బి. జయరామ రెడ్డి, మహిళా అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఏపీఎన్‌జిజిఓఎస్ మహిళ నూతన కమిటీ ఎన్నిక



బద్వేల్ అర్బన్ మార్చి 05 ప్రభాతవార్త :

ఏపీఎన్‌జిజిఓస్ అసోసియేషన్ బద్వేల్ తాలూకా యూనిట్ సంబంధించి మహిళా విభాగాన్ని రాష్ట్ర అధ్యక్షులు జేఏసీ చైర్మన్ అలపర్తి విద్యాసాగర్ మరియు జేఏసీ కన్వీనర్, ప్రధాన కార్యదర్శి డి. వెంకటరమణ, జిల్లా అధ్యక్షులు జేఏసీ చైర్మన్ బలపనూరి శ్రీనివాసులు జిల్లా సెక్రెటరీ పి.నిత్య పూజయ్య ఆదేశాల మేరకు బద్వేల్ తాలూకా అధ్యక్షులు టీ. నరసింహారెడ్డి, కార్యదర్శి వి. శివరామిరెడ్డి, గౌరవ అధ్యక్షులు సాదు వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ వెంగయ్య అధ్యర్యంలో నూతన మహిళా విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. బద్వేల్ తాలూకా మహిళా విభాగం పదవులు చైర్మన్‌గా ఎన్.లక్ష్మీ నరసమ్మ మెడికల్‌హెల్త్, కో ఛైర్మెన్‌గా పి. నాగమ్మ, మెడికల్, హెల్త్,కే. నాగ లక్షుమ్మ,మెడికల్ హెల్త్ టి నిర్మల్ మెడికల్ హెల్త్,జి లక్ష్మి దేవి మెడికల్ హెల్త్ కన్వీనర్ గా టీ.వీ.ఎస్ వైష్ణవి, రెవిన్యూ డిపార్ట్మెంట్ కో కన్వీనర్లుగా వి. సుబ్బలక్ష్మి, రెవెన్యూ డిపార్ట్మెంట్ యస్.బీబి మెడికల్ అండ్ హెల్థిపార్ట్మెంట్, బి. కమలాక్షి సొసైటీ బిల్డింగ్ విజయ, మహిళా పోలీస్ ఎల్ మీనా మహిళా పోలీస్,ట్రెజరర్‌గా యం, వెంకటలక్ష్మి మెడికల్ అండ్ హెల్త్ ఆర్గనైజ్ సెక్రటరీగా ఎస్. కే అఖిలభాను,మెడికల్ హెల్త్ ఎన్నిక కావడం జరిగినది. ఈ కార్యక్రమంలో వి జనార్ధన్ రావు ఎస్ శ్రీరామయ్య లు పాల్గొనడం అయినది.

## మజ్జిగా మంచినీళ్లు పంపిణీ

చిన్నమండెం మార్చి 05 ప్రభాతవార్త:



మండలంలోని కొత్తపల్లి. కేశాపురం గ్రామంలో బుధ, గురువారాల్లో జరిగిన మల్లూరమ్మ, పాలేటమ్మ దేవతల జాతర్లలో చిన్నమండెం మానవత సంస్థ ఆధ్వర్యంలో పెద్ద యెత్తున భక్తులకు వేసవి తాపం తీర్చేందుకు మజ్జిగ ప్యాకెట్లు,మంచి నీళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాలలో టెంట్లు వేసి భక్తులకు అందజేశారు. మానవత సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అల్లం రెడ్డెప్ప రెడ్డి, విశ్రాంత ఆర్ఐ కెవి రమణ, దాసరి పెద్దిరెడ్డి, జన్నయ్య, వెంకటశివారెడ్డి, సిద్దయ్య, వెంకటప్ప, పురం రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పార్లమెంటరీ కమిటి నాయకులకు సన్మానం

మదనపల్లె, మార్చి 5 ప్రభాతవార్త :



కమిటీ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

పట్టణంలోని రాజంపేట పార్లమెంటరీ జిల్లా టిడిపి కార్యాలయంలో గురువారం పట్టణ అధ్యక్షులు నాదేండ్ల అరుణ్‌తేజ్ ఆధ్వర్యంలో పార్లమెంటరీ కమిటి నాయకులను ఘనంగా సన్మానించారు. పార్లమెంటరీ ప్రదాన కార్యదర్శి పఠాన్‌ఖాదర్‌ఖాన్,ఉపాధ్యక్షులు తలారి రాధ, విజయమ్మ, రఫిలకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తులసి, డైరెక్టర్ రామక్రిష్ణ, జనరల్ సెక్రటరీ రామాంజనేయులు, రమేష్, సుబ్రమణ్యంరెడ్డి, పులి మహాలక్ష్మి, నాగవేణి, ప్రకాష్‌నాయుడు, దొరస్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుల సంక్షేమం కోసమే సభ్యత్వ నమోదు

కోఆర్డినేటర్ రాందాస్‌చౌదరి, ఛైర్మెన్ శివరామ్‌లు

మదనపల్లె, మార్చి 5 ప్రభాతవార్త :



సభ్యత్వ నమోదులో మాట్లాడుతున్న దృశ్యం

జనసైనికుల సంక్షేమం కోసమే సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు ఆ పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి, మార్కెట్‌యార్డు ఛైర్మెన్ జంగాల శివరామ్‌లు తెలిపారు. గురువారం మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డు నందు జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో అధికసంఖ్యలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. జనసేన పార్టీ సభ్యత్వం ద్వారా మండల, పట్టణ కమిటీలు బాధ్యతగా తీసుకొని సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలన్నారు. సభ్యత్వం ద్వారా కలిగే ప్రయోజనాలు ప్రతి ఒక్కరికి తెలియజేయాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి జనసైనికుడు సభ్యత్వం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగదీష్‌బాబు, బండి మనోహర్. గజ్జెల రెడ్డప్ప, పురం నగేష్, నాగవేణి, అర్జున, గోపాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం

సిద్ధవటం మార్చి, 5 ప్రభాతవార్త

క్షయ వ్యాధిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి తగు సలహాలు సూచన అందించారు మండలంలోని పి కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో గురువారం డాక్టర్ రంగ లక్ష్మి ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిహెచ్‌ఓ లక్ష్మి నరసమ్మ మాట్లాడుతూ 2 వారాలు నుంచి, దగ్గు, జ్వరము, అలసట బరువు తగ్గడం రాత్రిపూట చెమటలు ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉన్న పేషెంట్లు స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో పరీక్షలు చేయించుకోవాలని వ్యాధి మొదటి దశలో ఉన్నప్పుడు 6 మాసాలు చికిత్స తీసుకుంటే క్షయ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని ఆమె తెలిపారు. వ్యాధి గురించి ఎవరు భయపడే అవసరం లేదని పొగాకు మద్యం లాంటి దొరవాట్లకు బానిస కాకుండా దూరంగా ఉండాలని ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని జలుబు దగ్గు ఉన్నవారు గళ్ళ పరీక్ష తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిసి, ప్రవీణ్‌కుమార్, సూపర్వైజర్ మోలాలి ఏఎన్ఎం శారద, అంజనమ్మ, ఎంఎల్‌హెచ్‌పి, లోకేశ్వరి హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, ఆశా వర్కర్లు కళావతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## వైకాపా పాలనలో దోచుకున్న వారికి దోచుకున్నంత

సిద్ధవటం, మార్చి,5 ప్రభాతవార్త




వైకాపా పాలనలో ప్రభుత్వ భూములు దోచుకున్నారని టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్ తెలిపారు. సిద్ధవటంలోని టిడిపి కార్యాలయంలో ఆయన గురువారం మాట్లాడుతూ వైకాపా, ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకుని నేతలు ప్రభుత్వ రెవెన్యూ డీకేటి పొలాలను దోచుకున్నారని అధికారం ఉంది కదా అంటూ దోచుకున్న వారికి దోచుకున్నంత రీతిలో కొల్లగొట్టి కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ప్రతి ఒకటి అమలైపోతున్నాయని దిక్కుతోచని స్థితిలో వైసీపీ నేతలు అబద్ధాల మాటలు చెప్తూ కాలం గడుపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు నాగమునిరెడ్డి పార్ల శ్రీనివాసులు, సుబ్బారెడ్డి తెలుగు యువత అధికార ప్రతినిధి. పార్ల రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కోటితో అభివృద్ధి పనులకు శ్రీకారం

తంబళ్లపల్లె మార్చి 5 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లె, పరసతోపు పంచాయతీలలో సుమారు కోటి రూపాయలతో సిసి రోడ్లు, మురికి నీటి కాలువల నిర్మాణాలకు శ్రీకారం చుట్టబోతున్నట్లు పంచాయతీరాజ్ ఈ ఈ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన తంబళ్లపల్లె ఆర్టీసీ బస్టాండ్, విద్యుత్ సబ్ స్టేషన్ కాలనీ, శ్రీనివాస కాలనీ, బీసీ కాలనీ, సిద్ధారెడ్డి గారిపల్లి, సాలి వీధుల్లో డిఈ మునిరాజ్, ఏఈ వెంకటరమణలు సుడిగాలి పర్యటన చేశారు. స్థానిక ప్రజలతో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలపై ముఖాముఖి చర్చించి వారి సౌకర్యార్థం పనులు చేపడతామని హామీ ఇచ్చారు. తంబళ్లపల్లె పంచాయతీలోని ఆర్టీసీ బస్టాండ్ కాలనీ లో డ్వామా పీ.డి వెంకటరత్నం ఆదేశాల మేరకు ప్రాధాన్యత క్రమంలో యుద్ధ ప్రాతిపదికన రూ 42 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు శుక్రవారం భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు. తంబళ్లపల్లెకు మంజూరైన అభివృద్ధి పనులు వేగవంతం చేయడానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నాయకులు సహకరించాలని కోరారు. వారి వెంట ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, టిడిపి పార్లమెంట్ రైతు నాయకుడు వెంకట్ రెడ్డి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించాలి

తంబళ్లపల్లె మార్చి 5 ప్రభాతవార్త ః



ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను చెల్లించి పంచాయతీ అభివృద్ధికి ఆదర్శంగా నిలవాలని ప్రజలకు స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి సూచించారు. గురువారం ఆయన తంబళ్లపల్లె క్రాస్ రోడ్‌లో పలు దుకాణాలు, గృహాల వద్దకు వెళ్లి ఇంటి పన్ను వసూళ్లపై ఆరా తీశారు. ఇంటి యజమానులతో తంబళ్లపల్లె అభివృద్ధి చెందడానికి సకాలంలో ఇంటి పన్ను చెల్లించి అభివృద్ధి పనులకు దోహదపడుతుందని సలహా ఇచ్చారు. పలువురు తమ ప్రాంతంలో అభివృద్ధి పనులు జరగలేదని చెప్పడంతో వెంటనే పనులు నిర్వహించడానికి డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట పంచాయతీ సిబ్బంది పద్మావతి, భాస్కర్ పాల్గొన్నారు.

## బాలికను బడిబాట పట్టించిన అధికారులు

తంబళ్లపల్లె మార్చ్ 5 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లెకు సమీపంలోని కస్తూరిబా బాలికల గురుకులంలో ఏడవ తరగతి చదువుతున్న తులసి ప్రియ గత శివరాత్రికి తన స్వగ్రామం దిగువ పాలెం పంచాయితీ చింతలరేవుపల్లెకు వెళ్లి తిరిగి రాలేదు. విషయం తెలుసుకున్న ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, ఎంఈఓ త్యాగరాజు, అంగన్వాడి సూపర్వైజర్ రమణమ్మ, మహిళా పోలీస్ శివకుమారిలు బాలిక స్వగ్రామం చేరుకుని భవిష్యత్తులో విద్య యొక్క ఆవశ్యకతను వారి తల్లిదండ్రులతో పాటు బాలికకు కౌన్సిలింగ్ ఇచ్చి కస్తూరిబా పాఠశాలలో తిరిగి చేర్పించారు. తులసి ప్రియను పాఠశాలకు తరలించడానికి సహకరించిన అధికారులకు కస్తూరిబా గాంధీ గురుకుల ప్రిన్సిపల్ శ్రీమతి కృతజ్ఞతలు తెలిపారు.

## సొప్పలమ్మ గుడిలో శాంతిహోమాలు

నిమ్మనపల్లె మార్చి 5 ప్రభాతవార్త :

మండలం కొండయ్యగారిపల్లెలో కొలువైన సొప్పలమ్మ గుడిలో మూడవ వార్షికోత్సవం సందర్భంగా గురువారం శాంతిపూజలు, అభిషేకాలు జరిగినట్లు దేవాలయ నిర్మాణ కర్త, దర్మకర్త పల్లపు రెడ్డప్ప తెలిపారు. ఈ సందర్భంగా బెంగుళూరు నుంచి విచ్చేసిన దాదాపు 20మంది వేదపండితులు ప్రత్యేకంగా శాంతిపూజలు, వివిధ రకాల మంత్రాలతో ఆ సొప్పలమ్మకు పాత్రను చేశారు. దాదాపు 101 కలశాలతో పూజలు నిర్వహించారు. గ్రామస్థులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రసాద వితరణ జరిగింది. శుక్రవారం కూడా కార్యక్రమాలు జరగనున్నాయి. దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. వివిధ రకాల వాయిద్యాలతో ఉత్సవాలు జరిగాయి. ఈనెల 26నుంచి 29వరకు గంగ జాతర జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఈ పంట నమోదుపై చేసిన ఫిర్యాదుపై విచారణ

లక్కిరెడ్డిపల్లి మార్చి 05 ప్రభాతవార్త



మండల పరిధిలోని దప్పేపల్లి రైతు సేవా సంఘం పరిధిలో ఈ పంట నమోదుపై కసిరెడ్డి బ్రహ్మానందరెడ్డి చేసిన ఫిర్యాదుపై గురువారం జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం నుంచి వ్యవసాయ సహాయ సంచాలకులు మజ్జీద్ అహ్మద్ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు మజ్జీద్ అహ్మద్ కసిరెడ్డి బ్రహ్మానందరెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై పొలంను సందర్శించి గ్రామస్తులను విచారించి సర్వేనెంబర్ 10123A లో 2.53 ఎకరాలలో మామిడి తోటలో మిశ్రమ పంటగా వేరుశనగ సాగు చేస్తున్నట్లు, అలాగే 900 సర్వే నంబర్ లో 0.91 ఎకరాలు వేరుశనగ పంట, 1047 సర్వే నంబర్‌లో 1.49 ఎక భూమి ఉన్నట్లు నిర్ధారించి రైతు సేవ కేంద్రం సిబ్బంది ద్వారా ఈ పంట నమోదును పూర్తి చేయించారు. అలాగే ఇంకా ఎవరైనా పంట నమోదులో ఎటువంటి సమస్యలైనా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే మార్చి 9లోపు సోషల్ ఆడిట్ ద్వారా సవరించుకోవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని రాజకుమారి, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# శ్రీరామతీర్థం పరిసరాల్లో పచ్చదనానికి టీటీడీ శ్రీకారం





ఒంటిమిట్ట మార్చి.05 ప్రభాతవార్త

రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలం ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం పరిసర ప్రాంతంలో ఉన్న శ్రీరామతీర్థం గుట్ట వద్ద పచ్చటి వాతావరణం వికసించేందుకు గురువారం టీటీడీ శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంతంలో మొక్కలను నాటడం జరిగింది. ఇందు నిమిత్తం టీటీడీ జేఈవో వీరబ్రహ్మం అధికారులతో ఆ పరిసర ప్రాంతాల్లో పరిశీలన నిమిత్తం ఒంటిమిట్టకు రావడం జరిగింది. టిటిడి అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొక్కల పెంపకాన్ని తన అధికారులతో ఆయన పరిశీలించాడు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం ఆంధ్ర భద్రాచలం కావడం చేత రామాలయ పరిసర భాగాల్లో పచ్చటి వాతావరణం భక్తులకు అగుపించేందుకు పచ్చదనాన్ని అభివృద్ధి చేయాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించడం జరిగిందని కావున ఈ ప్రాంతంలో పచ్చదనానికి పునాది వేయాల్సిన మెరుగుపరచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నాడు. టీటీడీ అటవీశాఖ పచ్చటి వాతావరణానికి అనుకూలించే విధంగా చెట్ల పెంపకాన్ని అభివృద్ధి చేయాలన్నాడు. శ్రీ రామతీర్థం,లక్ష్మణ తీర్థం గుట్టపైన పరిశీలించడం జరిగింది. టీటీడీ అటవీశాఖ ,ఇంజనీరింగ్ శాఖ అధికారులకు సూచనలు ఇచ్చాడు. శ్రీరామ లక్ష్మణ పుష్కరిణిలు, గుట్టలు కలిపి సుమారుగా 10 హెక్టారుల విస్తీర్ణం భూమి కలిగి ఉందన్నాడు. ఈ ప్రాంతంలో మొక్కల పెంపకం చేయాలన్నాడు. ఈ పరిసర భాగము పెద్దపెద్ద రాళ్లతో ఉన్నందున ఈ ప్రాంతంలో కూడా ఏపుగా పెరిగే మొక్కలు నాటే కార్యక్రమం చేయాలన్నాడు. ప్రయోగాత్మకంగా తెల్ల మద్ది, రావి, మర్రి, జీలుగు జాతులకు చెందిన మొక్కలు నాటడం జరిగింది. 3000 చెట్లను సుమారుగా దశలవారీగా నాటేందుకు లెక్కలు రూపొందించడం జరిగింది. ఈ మొక్కలు రాళ్ల మధ్యలో కూడా విస్తారంగా పెరిగేందుకు ప్రారంభ దశలోనే ప్రత్యేకంగా సంరక్షించడం జరుగుతుందన్నాడు. ఒంటిమిట్ట క్షేత్రము పచ్చదనంతో వికసించేందుకు టీటీడీ ప్రణాళిక ప్రకారము మొక్కలు నాటి రూపకల్పన చేస్తుందని తెలిపాడు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీఈ సత్యానారాయణ, టీటీడీ అటవీ అధికారి విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ముక్కంటేశ్వర స్వామి వసంతోత్సవం

రామసముద్రం మార్చి 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఊలపాడు గ్రామపంచాయతీ నరసాపురం గ్రామంలో మూడు రోజులు పాటు శ్రీ ముక్కంటేశ్వర స్వామి తిరుణాలు గ్రామస్థులు ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. తిరుణాలలో భాగంగా గురువారం వసంతోత్సవం నిర్వహించారు. చిన్నలు, పెద్దలు, యువకులు మహిళలు ప్రతి ఒక్కరూ వసంతోత్సవంలో రంగులు జల్లుకొని ఆనందంతో పులకించిపోయారు, గ్రామంలోని శ్రీముక్కంటేశ్వర స్వామి ఆలయం గుడి దగ్గర గ్రామస్థులు ఏర్పాటు చేసిన విచిత్ర వేషదారణతో నాటక ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది, గ్రామ ప్రజలు వసంతోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందకరంగా ఉందని గ్రామ ప్రజలు తెలియజేశారు. బెంగళూరులో ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తూ తిరునాళ్లకు స్వంత గ్రామానికి వచ్చి ఆనందంగా పండుగను జరుపుకుంటామని తెలియజేసారు. ఈ తిరునాళ్లను గ్రామ పెద్దలు, యువత కలిసికట్టుగా విజవంతం చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి బందోబస్తు నిర్వహించారు.



### 100 శాతం పురోగతి సాధిస్తేనే

# లక్ష్యాన్ని చేధించగలం



కడప, మార్చి 5 ప్రభాతవార్త :

జిల్లాలోని అన్ని శాఖలలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ, ప్రజాసేవా కార్యక్రమాలలో 100 శాతం పురోగతి సాధిస్తేనే.. స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యాన్ని సాధించగలమని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని తానా ఛాంబర్‌లో కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్ల పురోగతిపై అన్ని శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కేంద్ర ప్రాయోజిత పథకాలు, వివిధ ప్రాజెక్టులకు సంబంధించి ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న కార్యక్రమాలు, ప్రజా సేవలు మొదలైన అంశాలలోకీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్ల పురోగతిలో 100 శాతం సఫలత సాధిస్తేనే జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. అన్ని శాఖల వారికి కేటాయించిన లక్ష్యం మేరకు ఆయా ప్రమాణికాల్లో పురోగతిని బేరీజు వేసుకుని ఏ, బి, సి, డి కేటగిరీలుగా నిర్ణయించడం జరిగిందన్నారు. కెపిఐ పురోగతిలో వెనుకబడిన శాఖల అధికారులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవడంలో అలసత్వం వహిస్తే సహించలేదన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, సిబ్బంది సమన్వయంతో అన్ని శాఖల్లో ఈ ఆర్థిక సంవత్సరంలో వైఎస్ఆర్ జిల్లా నిర్దేశిత లక్ష్యాలను 100 శాతం పూర్తి చేసేలా బాధ్యతగా పనిచేయాలని సూచించారు. జిల్లాలో ప్రభుత్వ, రాష్ట్ర పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల సామాజిక ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడమే లక్ష్యంగా వినూత్న వ్యూహాలతో చురుకైన పాలన సాగించడం వల్ల మాత్రమే ఆకాంక్షిత జిల్లా లక్ష్య సాధనను సాధించగలమన్నాను. ఈ సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు చలిదుప్పట్లు పంపిణీ

పెండ్లిమర్రి, మార్చి 5, ప్రభాతవార్త:

పోరుమామిళ్లలోని శాంతి ప్రేమ సేవా సమాజం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సహకారంతో ట్రస్ట్ సెక్రటరీ చిత్తా రాజశేఖర్‌రెడ్డి పెండ్లిమర్రి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినిలకు ఉచితంగా చలి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ లక్ష్యమంతా కూడా చదువుమీదనే ఉండాలని, బాగా చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇలాంటి సహాయ సహకారాలు మా పాఠశాలకు అందజేయాలని కోరుతున్నామన్నారు.



## ఉన్నత విద్య పట్ల విద్యార్థుల్లో జిజ్ఞాస పెంచేందుకు గ్రాడ్యుకేషన్ డే

రాజంపేట, మార్చి 5 ప్రభాతవార్త:

ఉన్నత విద్య పట్ల విద్యార్థుల్లో జిజ్ఞాస పెంచేందుకు గ్రాడ్యుకేషన్ డే నిర్వహిస్తున్నట్లు రాజు విద్యాసంస్థల రాజంపేట సీఈవో జి రఘురామరాజు తెలిపారు. గురువారం రాజు హైస్కూల్ 2 బ్రాంచ్‌లో యూకేజీ గ్రాడ్యుయేషన్ డేని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రాజు హైస్కూల్ సీఈఓ గుంటిమడుగు రఘురామరాజు, బ్రాంచ్1 హెచ్ఎం వి.మోహన్ రెడ్డి, బ్రాంచ్2 హెచ్ఎం గోళ్ల బాలగంగాధర్, ఏఓ సీఎన్.మల్లారెడ్డి మాట్లాడారు. చిన్న స్థాయి తరగతుల విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి పట్టాను ఇవ్వడం వల్ల విద్యార్థులకు తాము ఇంకా బాగా చదవాలి అన్న జిజ్ఞాస కలుగుతుందన్నారు. ఎల్‌కేజీ, చిన్న తరగతుల నుంచి విద్యార్థుల మనసెరిగి విద్యా బోధనలు చేస్తే వారిలో చదువుపై ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. తమ విద్యా సంస్థల్లో అలాంటి విధానంతోనే బోధనలు ఉంటాయన్నారు. విద్యార్థులకు ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే మెరుగైన విద్య అందించాలన్నదే రాజు విద్యా సంస్థల లక్ష్యమని తెలిపారు. ఆ దిశగానే తమ విద్యాసంస్థల్లో బోధనలు ఉంటాయని తెలిపారు. ప్రాథమిక స్థాయి నుంచి తమ విద్యా సంస్థల్లో విద్యను అభ్యసించిన



వారు అనేక మంది ఐఏఎస్, ఐపిఎస్, డాక్టర్లు, ఇంజనీర్లుగా ఉన్నత స్థాయిలో ఉన్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటి నుంచే మెరుగైన విద్య అందించాలని, అప్పుడే వారు సులభతరంగా ఉన్నత విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోగలరని తెలిపారు. ఈకార్యక్రమంలో రాజు హై స్కూల్ బ్రాంచ్ 1 అకడమిక్ ఇంచార్జ్ ఎస్.ఎండి హబీబ్, లోయర్ అగ్రిగేటర్ కృష్ణవేణి, యూకేజీ ఉపాధ్యాయులు సి.విజయలక్ష్మి, ఎం.కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జనరేటివ్ ఏఐ, ప్రాంప్ట్ ఇంజనీరింగ్ సర్టిఫికెట్ కోర్స్

వేంపల్లె మార్చి 05 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారముగా స్థానిక వైయస్సార్ వి వేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, పిఎం ఉష ప్రోగ్రాంలో భాగంగా "జనరేటివ్ ఏఐ మరియు ప్రాంప్ట్ ఇంజనీరింగ్" మీద విద్యార్థులకు సర్టిఫికెట్ కోర్స్ పూర్తి చేయడమైనదని కళాశాల ప్రిన్సిపల్ ఎస్. నాగేంద్ర తెలియచేశారు. డాక్టర్ కే. సతీష్, వైస్ ప్రిన్సిపల్ మరియు పీఎం ఉషా కోఆర్డినేటర్ మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా ఏర్పాటు చేయబడిన ఈ కోర్స్ విద్యార్థినులకు వరము లాంటిదని, దీనివలన కాలానుగుణంగా లభించే ఉద్యోగ అవకాశాలకు, ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. ఈ సర్టిఫికెట్ కోర్స్ నిర్వహించుటకు ప్రభుత్వం ఏర్పరచిన ఎక్స్ఎల్ఆర్ మేనేజర్ సుభాష్ మాట్లాడుతూ, మేము నేర్పించిన సాంకేతిక నైపుణ్యానికి, సమాచార నైపుణ్యాన్ని జోడించుకున్నప్పుడు మరిన్ని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, దానికి తగిన నైపుణ్యాలను సంపాదించుకొని ఉన్నత స్థాయికి చేరాలని అభిలాషించారు. అధ్యాపక బృందం మాట్లాడుతూ విద్యార్థినిలు నేర్చుకున్న నైపుణ్యాలకు అనుగుణంగా క్రొత్త వెబ్సైట్లను వృద్ధి చేస్తూ, స్టార్ట్ అప్ దిశగా పయనిస్తూ, వ్యక్తిగత, సమాజ అభివృద్ధికి బాటలు వేసుకోవాలని అభిలాషించారు. శిక్షణ పొందిన విద్యార్థులు



వారి అనుభవాలను పంచుకుంటూ, తాము వృద్ధి చేసిన ఆరోగ్య, వ్యవసాయ, సేవల సంబంధమైన వెబ్సైట్లను, వాటి ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమానికి టీ.వీ .అరవింద్, ఆంగ్లభాష విభాగాధిపతి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కే .రాజారెడ్డి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాండ్రు, డాక్టర్. సి. మల్లేశ్వరమ్మ, ఎన్.కిరణ్మయి, డాక్టర్ .ఎల్ .నాగలక్ష్మి దేవి, అధ్యాపకులు డాక్టర్ .ఎం. ఓబుల్ రెడ్డి ,డాక్టర్ .బి .గంగాధర్, డాక్టర్ . ఈ .సుధాకర్ ,డాక్టర్ ఎం. శ్రీకాంత్ రెడ్డి, ఎస్. శపిద్దీన్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ మాధవరావు, తేజేంద్ర, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు. జాతీయ గీతంతో కార్యక్రమాన్ని ముగించారు.

## మహిళా ఎక్స్‌కవేటర్ ఆపరేటర్లకు సత్కారం



పులివెందుల, మార్చి5 , ప్రభాతవార్త :

పులివెందులలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జూనియర్ ఎక్స్‌కవేటర్ ఆపరేటర్ శిక్షణలో భాగంగా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఎక్స్‌కవేటర్ ఆపరేటర్లను సత్కరించారు. గురువారం ప్రస్తుతం శిక్షణలో ఉన్న 20 మంది మహిళలకు ఎక్స్‌కవేటర్ ఆపరేషన్‌పై ప్రత్యేక శిక్షణ అందించారు. ఈ సందర్భంగా శాని సంస్థ ప్రతినిధులు మహిళలను అభినందిస్తూ సత్కారం చేశారు. కార్యక్రమంలో మధుర ఇంజనీరింగ్ మేనేజింగ్ డైరెక్టర్ మధుసూదన్, కుందన్, దేవేంద్ర మలి, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ నిర్మాణ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాలలో మహిళలకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, వాటిని మహిళలు సద్వినియోగం చేసుకుని ముందుకు రావాలని కోరారు. అనంతరం కుందన్ మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసిన వారికి సాని సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. రాకేష్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాక్ సెంటర్ ఇంచార్జ్ చెన్నకేశవులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీడి విద్యార్థులకు ఉత్తమ ప్రతిభ




ప్రొద్దుటూరు అర్బన్ , మార్చి 5, ప్రభాత వార్త :

స్థానిక మైదుకూరు రోడ్డు లోని రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల విద్యార్థులు 2025 నవంబర్, డిసెంబర్ నెలలో యోగి వేమన యూనివర్సిటీ వారు నిర్వహించిన డిగ్రీ 3, 5 వ సెమిస్టర్ డిగ్రీ హానర్స్ పరీక్షల ఫలితాలలో చక్కటి ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ స్థాయిలో మంచి ర్యాంకులు సాధించారని కళాశాల కరస్పాండెంట్ తరుణేందు శేఖర్, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ ఫలితాలలో థర్డ్ బీఎస్సీ బయో టెక్నాలజీ హానర్స్ ఐదవ సెమిస్టర్ లో సమీనా మెహబూబ్ 9.88, బి సుప్రియ 9.75, ఎస్. ఆఫ్రిన్ 9.75, థర్డ్ బిఎస్సి ఎంఎస్‌సిఎస్. హానర్స్ ఐదవ సెమిస్టర్‌లో ఏ సుమిత్ర 9.50, ఏ విజయలక్ష్మి 9.42, ఎం. భార్గవి 9.00, అనీషా అంజుమ్ 9.00, థర్డ్ బీకాం కంప్యూటర్ అప్లికేషన్ హానర్స్ ఐదవ సెమిస్టర్ లో ఎస్ గౌసియా 9.21, బి గంగా భవానేశ్వరి 9.17, సెకండ్ బీఎస్సీ బయో టెక్నాలజీ హానర్స్ మూడో సెమిస్టర్ లో ఎం. మోనిక 9.70, ఆర్. నాగ నీరజ 9.70, ఎం.తస్లీం 9.40, కే. లావణ్య 9.10, సెకండ్ బిఎస్సి ఎంఎస్సిఎస్ హానర్స్ మూడవ సెమిస్టర్ లో ఏ శైలజ 9.50, ఎస్. బాల కరిష్మా 9.25, ఏ జయశ్రీ 9.25, ఎస్ దివ్య తేజ 9.25, సెకండ్ బికాం కంప్యూటర్ అప్లికేషన్ మూడవ సెమిస్టర్ లో ఎస్.కె.సలోని 9.55, ఎస్ సునీత 9.40, ఎం రాణి 9.35, ఎస్. రహీన 9.05, ఆర్. మహేష్ 9.05 పాయింట్స్ సాధించారని వివరించారు. మంచి ప్రతిభ కనపరచిన వీరిని గురువారం కరస్పాండెంట్, ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, వైస్ ప్రిన్సిపల్ ఎస్. వెంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్ సుబ్బరాయుడు అధ్యాపకులు అధ్యాపకేతర బృందం అభినందించారు.

## దేవాలయ ప్రతిష్టా మహోత్సవాలు

గాలివీడు, మార్చి 5(ప్రభాతవార్త):



మండల పరిధి పందికుంట గ్రామం వెంకటాపురంలో నిర్మించిన నూతన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు ఈ నెల 6వ తేదీ నుండి 8వ తేదీల వరకు వేదపండితులు బ్రహ్మశ్రీ చక్రవర్తుల నాగాంజనేయశర్మ ఆధ్వర్యంలో జరగనున్నాయి. ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాలు ఈ నెల 6వ తేదీ శుక్రవారం ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణం, మాతృకా పూజ, నవగ్రహారాధన, పంచామృతాభిషేకం వంటి పూజలతో ప్రారంభమవుతాయి. 7వ తేదీ శనివారం శ్రీ సూక్త పాశుపత హోమం, శ్రీమన్నారాయణ పాశుపత హోమం, వాస్తు హోమం, సర్వతోభద్ర దేవతా హోమం, అభిషేకం, జపపారాయణ హోమాది కార్యక్రమాలు జరుగుతాయి. 8వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 10 గంటల మధ్య స్వాతి నక్షత్రయుక్త మేషలగ్నంలో యంత్రస్థాపన, విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, బింబ కళాన్యాసం, ప్రతిష్టా హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు అన్నప్రసాద వితరణ జరగనుంది. ఈ కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కామసాని రెడ్డమ్మ, కామసాని విశ్వనాథరెడ్డి, కామసాని కుటుంబసభ్యులు కోరారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో వేదవ్యాస విద్యార్థుల ప్రతిభ

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 5, ప్రభాతవార్త



యోగి వేమన యూనివర్సిటి డిగ్రీ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో శ్రీ వేదవ్యాస డిగ్రీ కాలేజి విద్యార్థి, విద్యార్థినులు యూనివర్సిటి స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని కరస్పాండెంట్ ఎల్. నాగేశ్వర రెడ్డి గురువారం తెలిపారు. మూడవ సెమిస్టర్ బియస్సీ విభాగంలో ఎ.సుప్రజ 9.40, టి. మానస 9.40, బి .లోకేశ్వర్ 9.25. యు.ఎస్.లైబా 8.95,వి.ఆస్మా 8.95,పి.సుబ్బమ్మ 8.95, బి. కామ్ విభాగం లోఎస్. షిరీన్ 9.70, యస్.ముస్కాన్ 9.55, జి.అనిత 9.40, కె.జయశ్రీ 9.40, ఎస్.సబినా బి 9.40, 5 వ సెమిస్టర్ ఫలితలలో బియస్సీ విభాగంలో వి. మన్విత రెడ్డి 9.88,కె. సి.సునంద 9.75, యు.కీర్తన 9.38, కె.సాజిదా రెహమాని 9.38, బీ కామ్ విభాగంలో ఎ.సోనియా 9.33, ఆర్.అపర్ణ 9.21,ఎం.హని 9.0 సాధించారని వివరించారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ జి.సుదర్శన రెడ్డి, యన్.యస్.యస్ కోఆర్డినేటర్ రామలక్షి మ్మరెడ్డి, ఎస్.పి.యాసిన్ అధ్యాపక, అ ధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్ నాయక్

పీలేరు, మార్చి 5 ప్రభాతవార్త:

వేసవిలో రోజు రోజుకు ఎండలు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ చంద్రశేఖరానాయక్ అన్నారు. గురువారం తలపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బోడుమల్లువారిపల్లెలో ఇటుకల బట్టీల వద్ద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు అధికం అవుతున్న నేపథ్యంలో సరైన జాగ్రత్తలు పాటించాలన్నారు. అధిక ఎండలో పని చేయరాదని తెలిపారు. తలకు టోపి, రుమాలు ధరించాలని, చల్లని నిమ్మరసం, చల్లని మజ్జిగ, మంచినీరు ఎక్కువ తాగాలని కోరారు. ఎండతాకిడికి అధిక తలనొప్పి. పరిస్థితులు తలతిరగడం. జ్వరం. కల అపస్మారకస్థితి ప్రాణాంతకమని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ఐవో కొండయ్య. ఏఎన్ఎం రేణుక, సీహెచ్ఓ రాజేశ్వరి, ఆశాలు పాల్గొన్నారు.

## పార్ట్ టైం టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

పులివెందుల మార్చి 5, ప్రభాతవార్త :



రాష్ట్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న పార్ట్ టైం టీచర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శాసనమండలి సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావించిన ఆయన, గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో పార్ట్ టైం టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.అయితే వారికి తగిన వేతనాలు, ఉద్యోగ భద్రత, ఇతర సౌకర్యాలు లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చాలా కాలంగా సేవలు అందిస్తున్నప్పటికీ వారి సమస్యలు పరిష్కారం కాని పరిస్థితి నెలకొన్నదని అన్నారు. పార్ట్ టైం టీచర్లకు కనీస వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గురుకుల పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడా లంటే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడం అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## కోనేరు జీర్ణోద్ధరణ పనులకు శ్రీకారం



తంబళ్లపల్లె మార్చి 5 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె నడిబొడ్డున ప్రాచుర్యం కలిగిన కోనేరు జీర్ణోద్ధరణ పనులకు గురువారం ఉపాధి హామీ అధికారులు శ్రీకారం చుట్టారు. డ్వామా పీడీ వెంకటరత్నం,ఎం.పి.డి నందకుమార్‌రెడ్డిల ఆదేశాలతో ఏపీఓ అంజనప్ప, ఈసీ మహేష్‌ల సూచనలతో టి ఏ బాలగంగాధర్ ఆధ్వర్యంలో క్షేత్ర సహాయకుడు రమేష్ కోనేరుకు ప్రహరి గోడ నిర్మాణంతో పాటు మరమత్తు పనులు చేపట్టారు. కోనేరు మరమ్మత్తు పనులు చేపట్టడంపై స్థానిక ప్రజలు ఉపాధి హామీ అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుధాకర్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థులచే క్రీడా పతాకాలు బహూకరణ

చౌడేపల్లి, మార్చి 5 ప్రభాతవార్త

మండలంలోని పంచాయతీ కేంద్రం చారాల ఉన్నతపాఠశాలలో 1992-93 (టెన్త్) చదివిన పూర్వపు విద్యార్థులు క్రీడా పతాకాలను బహూకరించారు. సాధారణంగా క్రీడలు ఆడే సమయంలో పాఠశాలలోని విద్యార్థులను వీటిద్వారా ప్రోత్సహించినట్లు వుంటుందని వ్యాయామ ఉపాధ్యాయుడు రాజేంద్రబాబు అన్నారు. వారిని ప్రధానోపాధ్యాయురాలు రేణుక సత్కరించారు. ఉపాధ్యాయులు, పూర్వపు విద్యార్థి సుబ్రమణ్యంరెడ్డి అతని మిత్రబృందం పాల్గొన్నారు.



## ఎస్వీడిసి విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

ప్రొద్దుటూరు అర్బన్ , మార్చి 5, ప్రభాతవార్త

బుధవారం విడుదలైన వైవియూ డిగ్రీ 3వ మరియు 5వ సెమిస్టర్ ఫలితాలు లో స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థుకు 9 మందికి 10/10. GPA పాయింట్లు సాధించారని కళాశాల కరెస్పాండంట్ హరినారాయణ తెలిపారు. డిగ్రీ 3 వ సెమిస్టర్ ఫలితాలలో బిఎస్సీ హానర్స్ జువాలజి గ్రూపులో సాహె ముస్కాన్, బాలాజీ గౌసియా, సుహానా, సబీరాలు 10/10 జిపిఏ పాయింట్లు సాధించారని వివరించారు. ఇదే గ్రూపులో సుప్రియ 9.55 ; అఫ్సర్ 9.40, సుహానా ; శ్వేతా లు 9.25, బిసిఏ గ్రూప్ లో అమీనా 9.85, అఖిల, నాగశ్వేత 9.7, నాగవల్లిక 9.5, హరిత 9.4, బిబిఏ గ్రూపులో లక్ష్మీప్రవల్లిక , అబ్రార్ 9.25, బిఎస్సీ కంప్యూటర్స్ గ్రూపులో దుర్గ, సాయి లు 8.95 లు, బీకామ్ కంప్యూటర్స్ లో అన్వేశిత 8.95, సాయివైష్ణవి 8.80 సాధించారని వివరించారు..డిగ్రీ 5వ సెమిస్టర్ ఫలితాలలో బిఎస్సీ హానర్స్ జువాలజి గ్రూపులో తేజస్విని, మంజులత, లక్ష్మీలాలస, మాధవి లు 10/10 జిపిఏ పాయింట్లు సాధించగా, అలాగే ఈ గ్రూపులో జ్ఞానశ్రీ 9.88, సంధ్య, శ్రావణి, తణ్మయి, దివ్యశ్రీ లు 9.63, ఫర్హా, నిత్య 9.38, శాంతి, దేవిక, చందన లు 9.0, బిసిఏ గ్రూపులో ఆయేషా 9.54; హర్షిత, ప్రవల్లిక, పవిత్ర, నౌరేన్, అఫ్రీన్ లు 9.0, బిఎస్సీ కంప్యూటర్స్ గ్రూపులో లక్ష్మ్మప్రసన్న 9.42, నాగకళ్యాణి జ్యోతి 9.0 లు, బిబిఏ గ్రూపులో అనిత 9.17, అర్పిత 8.71, బీకామ్ కంప్యూటర్స్ గ్రూపులో కౌసరభాను 9.21 , జీవిత, కవిత లు 9.04 పాయింట్లు సాధించారని తెలిపారు. ఇంతటి ఉత్తమ ఫలితాలను సాదించిన విద్యార్థులను గురువారం కళాశాల డైరెక్టర్ పృధ్వి నారాయణ, వైస్ ప్రిన్సిపాల్ శారద భవాని, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రామ మోహన్, హెచ్ఓడిలు అజ్రా, మోనయ్య, గౌరిశంకర్, గంగభవాని, రెడ్డెమ్మ తదితరులు అభినధించారు.



## ప్రారంభమైన పాలేటమ్మ జాతర

చిన్నమండెం మార్చి 05 ప్రభాతవార్త:



మండలంలోని కేశాపురం గ్రామం దేవళంపేట వద్ద మాండవ్య నది ఒడ్డున రాయచోటి మదనపల్లి ప్రధాన రహదారి పక్కన వెలసిన భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారం పాలెటమ్మ జాతర గురువారం సిద్దల బోనాల సమర్పణతో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా నడిగడ్డ పల్లి కి చెందిన భక్తులు భక్తితో వచ్చి ఆలయ ప్రాంగణంలో సిద్దల బోనాలు వండుతారు. నుండి మేరవాణిగా ఆలయంలోకి చేరుకొని 101 పళ్ళెలలో నైవేద్యాన్ని సమర్పిస్తారు. అనంతరం అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహిస్తారు. ఈ తంతు అనాదిగా వస్తుంది. సిద్ధల బోనాలు సమర్పించిన తర్వాతనే జాతర ప్రారంభమవుతుంది. మొక్కు బదులు ఉన్న భక్తులు చాందిని బండ్లు వివిధ రకాలుగా విద్యుత్ దీపాలతో అలంకరించారు.వాటిని రాత్రి అమ్మవారి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సముస్కృతిక నృత్యాలు. చెక్కబాజనలు భక్తులకు కనువిందు చేస్తాయి.జాతర సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు గట్టి ఏర్పాట్లు చేశారు.







తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

అన్నమయ్య జిల్లా

పుంగనూరు, సదుం, సోముల

పుంగనూరు రూరల్, వాయల్పాడు, కలకడ

ఇంటర్వ్యూ తేదీ : 08.03.2026

మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.

సెల్ నెం. 9848787289, 8919566086